




# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com


మెదక్ సంగారెడ్డి సిద్దిపేట

మంగళవారం 23 సెప్టెంబర్ 2025


## జాతీయ రహదారుల నిర్మాణానికి అవసరమైన

# భూ సేకరణ ప్రక్రియను పూర్తి

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



**సంగారెడ్డి మేజర్ న్యూస్ ప్రతినిధి.**

..రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ రేవంత్ రెడ్డి జాతీయ రహదారుల నిర్మాణానికి అవసరమైన భూ సేకరణ ప్రక్రియను పూర్తి చేయాలని ఆదేశించారు. సోమవారం డా. బి.ఆర్. అంబేద్కర్ సచివాలయం నుండి అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి ముఖ్యమంత్రి సూచనలు జారీ చేశారు. దసరా పండుగకు ముందే అన్ని పనులు పూర్తికావాలని



మిగతా 2 లో..

## భూసేకరణ ప్రక్రియను నెలాఖరు లోపు

# పూర్తి చేయాలి

**మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి**

: జాతీయ రహదారుల నిర్మాణానికి అవసరమైన భూ సేకరణ ప్రక్రియను ఈ నెలాఖరు లోపు పూర్తి చేయాలని రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ రేవంత్ రెడ్డి ఆదేశించారు. జాతీయ రహదారుల నిర్మాణం, విస్తరణ పనులకు అవసరమైన



మిగతా 2 లో..

## పామాయిల్ కర్మాగారంతో రైతుల జీవితాల్లో

# గుణాత్మకమైన మార్పు

**ఈ ఫ్యాక్టరీ రావడానికి కష్టపడింది బీఆర్ఎస్ పార్టీ.**

**విత్తనం నాటింది బీ ఆర్ ఎస్... ఆ పండ్లను తినడానికి బయలుదేరింది కాంగ్రెస్.**

**మాజీ మంత్రి హరీష్ రావు**

**మేజర్ న్యూస్, నంగునూరు:-**

వేలాదిమంది రైతుల జీవితంలో ఆయిల్ పామ్ కర్మాగారం గుణాత్మకమైన మార్పు తీసుకువచ్చి, దశ దిశను మారుస్తుందని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్ రావు పేర్కొన్నారు. సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం నర్మెట గ్రామంలో నూతనంగా నిర్మించిన పామాయిల్ కర్మాగారం ట్రయల్ రన్

మిగతా 2 లో..

## అభివృద్ధికి అడ్డొస్తే

# సహించేదే లేదు

**జోగిపేటలో వెడల్పు పనులు**

**రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖా మంత్రి సి.దామోదర రాజనర్సింహ**

**ఆర్అండ్‌బీ అధికారులతో మంత్రి సమీక్ష**



**అందోల్ మేజర్ న్యూస్:**

జోగిపేట పట్టణంలో జరుగుతున్న అభివృద్ధి పనులకు ఆటంకాలు సృష్టిస్తే సహించేది లేదని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖా మంత్రి సి.దామోదర్ రాజనర్సింహ ఆదేశించారు. సోమవారం గెస్ట్ హౌస్‌లో ఆర్అండ్‌బీ, ఇరిగేషన్, మున్సిపల్ కమిషనర్, రెవెన్యూ అధికారులతో పలు అభివృద్ధి పనులపై సమీక్ష

మిగతా 2 లో..

## డిజైన్ అండ్ ఆర్కి టెక్ట్ , కన్సల్టేషన్ ప్రతినిధుల తో

# రాజీవ్ పార్క్ ను విజిట్ చేసిన జగ్గారెడ్డి , నిర్మల జగ్గారెడ్డి

**సంగారెడ్డి సూర్య మేజర్ న్యూస్**

... రాజీవ్ పార్క్ అభివృద్ధి కి 3 కోట్లు మంజూరు అయ్యాయి2004 ఎమ్మెల్యే అయిన తర్వాత 2005 లో బొబ్బిలి కుంట కు ఆనుకుని ఉన్న స్థలం లో రాజీవ్ పార్క్ కు శంకుస్థాపన చేయడం జరిగిందిముఖ్యమంత్రులు రాజశేఖర్ రెడ్డి , రోశయ్య, కిరణ్ కుమార్ రెడ్డి ల హయాం లో పనులు జరిగి పూర్తయ్యాయి.సమైక్య రాష్ట్రం లో పదేళ్ల పాటు ఎమ్మెల్యే గా ఉన్నప్పుడు ఈ పార్క్ లో మ్యూజికల్ ఫౌంటేన్, చిల్డ్రన్ పార్క్, ప్లే ఏరియా ఏర్పాటు చేశాను 2014 నుండి 2018 వరకు పార్క్ కుంటుబడి పోయింది. చాలా మంది ఈ విషయం లో కాంప్లైంట్ చేసినప్పటికీ, ప్రభుత్వం మనది కాదు, ఎమ్మెల్యే గా లేను కాబట్టి ఏమి చేయలేకపోయాను నేను మొన్న ఎన్నికల్లో ఓడిపోయినా కాంగ్రెస్ ప్రభుత్వం ఉంది కాబట్టి నిధులు తీసుకువస్తున్న. నియోజకవర్గం లో పనులు జరగడం కోసం ప్రోటోకాల్ ఉండాలి అందుకే నిర్మల కు కార్పొరేషన్ పదవి ఇస్తున్నా అని సీఎం రేవంత్ రెడ్డి స్వయంగా చెప్పారు. ఈమధ్య కాలంలో మున్సిపల్ అడ్మనిస్టేషన్ డైరెక్టర్ అండ్ కమిషనర్ శ్రీదేవి నీ కలిశాను. ఆమెకు రాజీవ్ పార్క్ కోసం 15 కోట్ల రూపాయల ప్రతిపాదనలు ఇవ్వడం జరిగింది.. ఆమె అత్యవసర పనులు కోసం 3 కోట్లు ఇస్తా అనడం తో అందుకు తగ్గ ప్రతిపాదనలు సిద్దం చేయడం జరిగింది. 3



మిగతా 2 లో..

## ఏడుపాయలలోఘనంగా ప్రారంభమైన

# శరన్నవరాత్రి ఉత్సవాలు

## అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించిన ఎమ్మెల్యే రోహిత్ రావు



**పాపన్నపేట మేజర్ న్యూస్:**

పవిత్ర పుణ్యక్షేత్రమైన ఏడుపాయల వన దుర్గ భవాని మాత సన్నిధిలో శరన్నవరాత్రి ఉత్సవాలు అత్యంత వైభవంగా ప్రారంభమయ్యాయి. సోమవారం మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు అమ్మవారికి పట్టు వస్త్రాలు



మిగతా 2 లో..

# పామాయిల్ కర్మాగారంతో రైతుల జీవితాల్లో గుణాత్మకమైన మార్పు



(మొదటి పేజీ తరువాయి..)


విజయవంతమైన నేపథ్యంలో సోమవారం కర్మాగారాన్ని మాజీ మంత్రి, సిద్ధిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్ రావు ఎమ్మెల్యే లు కొత్త ప్రభాకర్ రెడ్డి, పల్లా రాజేశ్వర్ రెడ్డి, ఎమ్మెల్సీలు యాదవ రెడ్డి, దేశపతి శ్రీనివాస్, ఎఫ్డీసి మాజీ చైర్మన్ వంటేరు ప్రతాపరెడ్డి, ఇతర బీ ఆర్ ఎస్ పార్టీ నేతలతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా హరీశ్ రావు మాట్లాడుతూ పామ్ ఆయిల్ కర్మాగారం కల సాకారం కావడం గొప్ప విజయమని అన్నారు. ఈ ప్లాంట్ సాకారం కావడం ఆనందంగా ఉందన్నారు.

అందరి దృష్టిలో ఇది కర్మాగారం అయితే ఈ ప్రాంత రైతుల దృష్టిలో ఇది ఒక భావోద్వేగమని చెప్పారు. తాను 2004లో కొత్తగా ఎమ్మెల్యే అయినప్పుడు నా పక్క పొలం రైతు బోరు వేస్తున్నాడు,దీన్నీ ఆపాలని కోరుతూ ఒక రైతు నంగునూరు నర్మెట నుండి ఒక ఫోన్ చేశాడని గుర్తు చేసుకున్నారు. ఆ సమయంలో ఈ ప్రాంతము కరువు ప్రాంతంగా ఉండేదని చెప్పారు. కరువు ప్రాంతాలుగా ప్రకటించిన చోట తహశీల్దార్ అనుమతి తీసుకొని బోర్ వేయాల్సి ఉంటుందన్నారు. ఎవరైనా బోర్ వేస్తే కలెక్టర్ కు ఫిర్యాదు చేసి నిలిపి వేయించిన రోజులు ఉండేవన్నారు. బీఆర్ఎస్ పాలనలో చేపట్టిన సాగునీటి ప్రాజెక్టుల వల్ల తెలంగాణలో సాగు నీటికి ఇబ్బందులు తొలగిపోయాయని చెప్పారు. కేసీఆర్ చేపట్టిన సాగునీటి ప్రాజెక్టులయిన కాళేశ్వరం, పాలమూరు రంగారెడ్డి, సీతారామ, దిండి ఎత్తిపోతల పథకాలు, మిషన్ కాకతీయ పథకం కింద చెరువుల పునరుద్ధరణ, చెక్ డ్యాంల నిర్మాణం వల్ల భూగర్భ జలాలు ఆరు మీటర్లు పెరిగి రాష్ట్రం సస్యశ్యామలంగా మారిందన్నారు. సత్తుపల్లి, అశ్వారావుపేట సముద్రతీరానికి 100 కిలోమీటర్ల దూరంలో ఉంటాయని చెప్పారు. దీని వల్ల గాలిలో తేమ శాతం సరిపోయేంత ఉండడం వల్ల అక్కడ మాత్రమే పామాయిల్ పంట పండుతోందన్నారు. ఖమ్మం జిల్లా పర్యటనకు పోయినప్పుడు అక్కడ పామాయిల్ రైతులను చూసి ఆశ్చర్య పోయానని చెప్పారు. పామాయిల్ తోటలకు కోతుల బాధ లేదు. చీడ పట్టే బాధ లేదు. ఒక్కసారి పెడితే 30 ఏళ్ల వరకు నెలనెలా జీతం పడినట్టు ఆదాయం వస్తోందని అక్కడి రైతులు తెలిపారని చెప్పారు. సిద్దిపేటకు పామాయిల్ పంట తీసుకొద్దామని ప్రయత్నం చేసిన తొలినాళ్లలో ఇక్కడ ఆయిల్ ఫామ్ సాగు సాధ్యం కాదన్నారని చెప్పారు. ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఆయిల్ రీసెర్చ్(ఐఐఓఆర్) వారు చెప్పితే తప్ప ఇక్కడ పామాయిల్ సాగు చేయలేమని అధికారులు చెప్పారన్నారు. గాలిలో తేమ శాతం తక్కువగా ఉందని, ఇక్కడ పామాయిల్ సాగు జరగదు అని తేల్చి చెప్పారని గుర్తు చేసుకున్నారు.కేసీఆర్ చేపట్టిన ప్రాజెక్టుల వల్ల తెలంగాణ ప్రాంతమంతా పామాయిల్ పంట సాగుకు అనుకూలంగా మారిందన్నారు. 2019లో అనంతగిరి, రంగనాయక సాగర్, మల్లన్న సాగర్, కొండ పోచమ్మ సాగర్ తోపాటు చెరువులు, చెక్ డ్యాంల్లో నీళ్లు నింపినట్లు తెలిపారు. ఐ ఐ ఓ ఆర్ 2021లో పరిశోధన చేసి గాలిలో తేమ శాతం పెరిగిందని ఇక్కడ పామాయిల్ సాగు చేసుకోవచ్చు అని ప్రకటించిందన్నారు. కేసీఆర్ కలల ప్రాజెక్టు కాళేశ్వరం ప్రాజెక్టు వల్ల ఈ ప్రాంతంలో ఆయిల్ ఫాం సాగు అవుతొందన్నారు.

రైతుల జీవితాల్లో వెలుగులు రావడానికి, బోరు బండ్లు మాయం కావడానికి కారణం కాళేశ్వరం ప్రాజెక్టు అని చెప్పారు. చిన్నకోడూరు మండలంలో కంప్యూటర్ సైన్స్ చదివిన వ్యక్తి నెలకు రూ.60 వేల వేతనం వచ్చే ఐటీ ఉద్యోగం వదిలి పామ్ ఆయిల్ సాగు చేస్తున్నారని చెప్పారు.ఆయన మంచి ఆదాయం ఉంది అని సంతోషం వ్యక్తం చేశాడన్నారు. వరి పండుతుంది కానీ ఎకరానికి 30,000 కంటే ఎక్కువ మిగులదని చెప్పారు. దీనికి తోడు ప్రస్తుతం రేవంత్ రెడ్డి పుణ్యమాని ఎరువులు దొరకక వరి సాగు కష్టంగా మారిందన్నారు. ఆయిల్ ఫామ్ సాగు లాభసాటిగా మారి రైతుకు ప్రతినెల జీతం పడ్డట్టు ఆదాయం వస్తుందని చెప్పారు. 2022 జూన్ 5 వ తేదీన నంగునూరు మండలం రామచంద్రాపూర్ లో మడప ఎల్లారెడ్డి అనే రైతు పొలంలో మొదటి పామాయిల్ మొక్క నాటానని తెలిపారు.

ఒక్కొక్క రైతును గుర్తించి ఒక్కొక్క ఎకరం పెట్టించి ఈరోజు కర్మాగారం ప్రారంభించుకునే దశకు వచ్చామన్నారు. ఈ ప్రాంత రైతుల కల నెరవేరిందని భావోద్వేగానికి గురయ్యారు. చుట్టుపక్కల ఐదు జిల్లాల రైతులకు ఈ కర్మాగారం వర ప్రదాయని కాబోతున్నదన్నారు. సిద్ధిపేట జిల్లా నంగునూరు మండలం నర్మెట లో పామ్ ఆయిల్ తోటలతో విత్తనం నాటడంతో పాటు కర్మాగారానికి పునాది వేసింది బీఆర్ఎస్...అయితే ఫలాలు తినడానికి మాత్రం కాంగ్రెస్ వాళ్లు..బయలుదేరారని చెప్పారు. ఈ కర్మాగారం రావడం వెనుక కష్టం ఎవరిది? తంటాలు పడింది ఎవరు? చెమట చుక్కలు చిందించింది ఎవరు అనేది ప్రజలకు తెలుసునని అన్నారు. బీ ఆర్ ఎస్ హయాంలో 2022 ఏప్రిల్ నెలలో ఆనాటి వ్యవసాయ శాఖ మంత్రి నిరంజన్ రెడ్డి చేతుల మీదుగా ఈ కర్మాగారానికి శంకుస్థాపన చేసినట్లు తెలిపారు. పామాయిల్ కు పుట్టినిల్లు మలేషియా అనీ అక్కడి టెక్నాలజీ బాగుందని భావించి ఆ టెక్నాలజీతో ఇక్కడ కర్మాగారాన్ని నిర్మించినట్లు తెలిపారు. భారతదేశంలో ఏ పామ్ ఆయిల్ ఫ్యాక్టరీలో అయినా వంద టన్నుల గెలలు పంపితే 19 టన్నుల ఆయిల్ మాత్రమే వస్తుందన్నారు. నర్మెటలో నిర్మించిన ఫ్యాక్టరీలో 100 టన్నుల గెలల నుంచి 20 టన్నుల పామాయిల్ వస్తుందని తెలిపారు. ఈ లాభాలు రైతుకే వస్తాయన్నారు. గోద్రెజ్, నవ భారత్, పతంజలి కంపెనీ వాళ్ళు వచ్చి ఈ టెక్నాలజీని చూసి పోతున్నారని చెప్పారు. తాము పడ్డ కష్టానికి ఫలితం వచ్చిందని సంతోషం వ్యక్తం చేశారు. ఫ్యాక్టరీ నిర్మాణంలో ఏమాత్రం కష్టపడని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాత్రం రిబ్బను కత్తిరించడానికి కత్తెర జేబులో పెట్టుకొని బయలుదేరాడని ఎద్దేవా చేశారు. ప్రతి జిల్లాకు ఒక పామాయిల్ ఫ్యాక్టరీ పెట్టాలని కే సీ ఆర్ ఆలోచించారని చెప్పారు. పది లక్షల ఎకరాల్లో పామాయిల్ సాగు కోసం ప్రణాళికలు కూడా సిద్ధం చేశారన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి రావడంతో నిలిచి పోయిందన్నారు.

మళ్ళీ కేసీఆర్ వస్తారని, జిల్లాకు ఒక పామాయిల్ ఫ్యాక్టరీ ఏర్పాటు చేస్తారని పేర్కొన్నారు. వరి, మొక్కజొన్న పంటల్లో రూ.60 వేల నుంచి రూ.70 వేల కంటే లాభం లేదన్నారు. ఇక ముందు లాభసాటి పంట అయిన పామాయిల్ ను రైతులు సాగు చేయాలని కోరారు. పామాయిల్ తోటల్లో కోకో పంటల సాగు వైపు అడుగులు వేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ జాప శ్రీకాంత రెడ్డి, మాజీ మార్కెట్ కమిటి చైర్మన్లు ఎడ్ల సోమిరెడ్డి, రాగుల సారయ్య,బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు లింగం గౌడ్, సొసైటీ చైర్మన్లు రమేష్ గౌడ్, మహిపాల్ రెడ్డి,



# ఏడుపాయలలోఘనంగా ప్రారంభమైన శరన్నవరాత్రి ఉత్సవాలు

(మొదటి పేజీ తరువాయి..)

సమర్పించారు. ఈ సందర్భంగా రాజగో గోపురంలో ఉత్సవ విగ్రహానికి పూజలు నిర్వహించారు, ఇక శరన్నవరాత్రి ఉత్సవాలను ఏడుపాయలలోని గోకుల్ షెడ్ లో నిర్వహిస్తున్నారు. ఇందుకు గాను గోకుల్ షెడ్ ను రంగు రంగుల పూలతో ప్రత్యేకంగా అలంకరించి రంగురంగుల విద్యుత్ దీపాలతో మెరిమెట్లు కొలిపేలా అలరించారు, అమ్మవారి ఉత్సవ విగ్రహాన్ని రాజగోపురం నుండి గోకుల్ షెడ్ కు భాజా భాజంత్రీలు, డప్పు చప్పుళ్ల మధ్య తరలించి అక్కడ ఉత్సవాలను ప్రారంభించారు, ఎమ్మెల్యే పట్టు వస్త్రాలు సమర్పించిన అనంతరం గోకుల్ షెడ్ లో నిర్వహిస్తున్న శరన్నవరాత్రి ఉత్సవాల పూజా కార్యక్రమంలో సైతం పాల్గొన్నారు, ఆయన వెంట ఆలయ కార్య నిర్వహణ అధికారి అధికారి చంద్రశేఖర్ నాయకులు లింగన్న గారి మల్లప్ప, ప్రశాంత్ రెడ్డి, గోవింద నాయక్, తదితరులు ఉన్నారు.

బాల త్రిపుర సుందరి దేవిగా ఏడుపాయల వన దుర్గ భవాని మాత ను మొదటి రోజు బాల త్రిపుర సుందరి దేవిగా అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనాదిగా వస్తున్న ఆచారం ప్రకారం గోకుల్ షెడ్ లో ఈ పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా పలు ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు, భక్తులకు ఎలాంటి ఇబ్బందులు ఎదురవకుండా ఆలయ ఈవో, అధికారులు తగిన చర్యలు చేపట్టారు, కాగా రెండవ రోజైన మంగళవారం అమ్మవారు గాయత్రీ దేవి రూపంలో దర్శనమివ్వనున్నారు. ఏడుపాయలలో ఎలాంటి సంఘటనలు చోటు చేసుకోకుండా పాపన్నపేట ఎస్సై శ్రీనివాస్ గౌడ్ తగిన బందోబస్తు ఏర్పాటు చేశారు.

# జాతీయ రహదారుల నిర్మాణానికి అవసరమైన భూ సేకరణ ప్రక్రియను పూర్తి

(మొదటి పేజీ తరువాయి..)

ముఖ్యమంత్రి స్పష్టం చేశారు.కోర్టు కేసులు ఉన్న భూములకు సంబంధించిన పూర్తి వివరాలను వెంటనే ప్రభుత్వానికి పంపాలని కలెక్టర్లను ఆదేశించారు. టైటిల్ సమస్యలు ఉన్న భూముల విషయంలో పరిహారం మొత్తాన్ని డిపాజిట్ చేసి, భూములను సేకరించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.రహదారి నిర్మాణ పనులు ఆలస్యమవకుండా ప్రతి కేసును అత్యంత ప్రాధాన్యంగా పరిగణించాలని అధికారులకు ఆదేశించారు.జాతీయ రహదారుల నిర్మాణం రాష్ట్ర అభివృద్ధి, రవాణా సౌకర్యాల మెరుగుదలకు కీలకమని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేర్కొన్నారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ లోజిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# భూసేకరణ ప్రక్రియను నెలాఖరు లోపు పూర్తి చేయాలి

(మొదటి పేజీ తరువాయి..)

స్థల సేకరణపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సోమవారం డా.బిఆర్. అంబేద్కర్ సచివాలయం నుండి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణా రావు తో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించి సూచనలు జారీ చేశారు. దసరా పండుగకు ముందే అన్ని పనులు పూర్తి కావాలని సీ.ఎం స్పష్టం చేశారు. కోర్టు కేసులు ఉన్న భూములకు సంబంధించిన పూర్తి వివరాలను వెంటనే ప్రభుత్వానికి పంపాలని కలెక్టర్లను ఆదేశించారు.టైటిల్ సమస్యలు ఉన్న భూముల విషయంలో పరిహారం మొత్తాన్ని డిపాజిట్ చేసి, భూములను సేకరించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.రహదారి నిర్మాణ పనులలో జాప్యం జరుగకుండా ప్రతి కేసును అత్యంత ప్రాధాన్యంగా పరిగణించాలని అధికారులకు ఆదేశించారు.

భూసేకరణలో ఎలాంటి ఆలస్యం జరుగకూడదని, జిల్లాల వారీగా సమీక్ష చేపట్టి పురోగతిని పరిశీలిస్తానని జాప్యం జరిగితే చర్యలు తీసుకుంటామని అన్నారు.జాతీయ రహదారుల నిర్మాణం రాష్ట్ర అభివృద్ధి, రవాణా సౌకర్యాల మెరుగుదలకు కీలకమని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేర్కొన్నారు.వీడియో కాన్ఫరెన్స్ లో కలెక్టర్ రాహుల్ రాజ్ , డిఎంఓ జోజి ఆర్డీవోలు మెదక్ రమాదేవి, నర్సాపూర్ మహిపాల్ రెడ్డి, జైచంద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# డిజైన్ అండ్ ఆర్కిటెక్ట్ , కన్సల్టేషన్ ప్రతినిధుల తో

## రాజీవ్ పార్క్ ను విజిట్ చేసిన జగ్గారెడ్డి , నిర్మల జగ్గారెడ్డి

(మొదటి పేజీ తరువాయి..)

కోట్ల నిధులు మంజూరు అయ్యాయి. 3 కోట్ల తో ఏ ఏ పనులు చేయాలో కన్సల్టెంట్, అర్చిటెక్ట్ ప్రతినిధులకు సూచించిన జగ్గారెడ్డి. పార్క్ లో పెరిగిన గడ్డి నీ తొలగించి లాండ్ స్కేప్ చేయండి. ఉన్న చెట్ల ను తొలగించకుండా పనులు జరగాలి. కొత్త గ్రాస్, చిల్డ్రన్ పార్క్, లేటెస్ట్ గా ఏమి చేయొ చ్చో చూడండి.. కింద టైల్స్ కాకుండా , మందం ఉన్న తాండూర్ బండలు వేయండి. షో కోసం కాకుండా మన్నిక ఉండాలనీ సూచన. లైటింగ్ కూడా షో కోసం కాకుండా మన్నికైన వాం లైటింగ్ ఏర్పాటు చేయండి. పార్క్ లో ఎక్కువ వెలుతురు ఉండేలా హై మాస్ట్ లైట్స్, దగ్గర దగ్గర గా లైటింగ్ ఏర్పాటు చేయాలి. ఓల్టేజ్ ఎక్కువ గా ఉన్న లైట్స్ వాడండి. వర్షం నీరు పార్క్ లో నిలవకుండా ఉండాలి, వెంట వెంటనే బయటకు వెళ్ళాలి. చిల్డ్రన్ పార్క్ లో ఒక ఫీట్ మేర ఫైన్ సాండ్ ఏర్పాటు చేయాలి ఎంట్రెన్స్ లో రౌండ్ ఫౌంటేన్ ఉండాలి, అవి కూడా మన్నిక అయినవి , మంచి లేటెస్ట్ లైటింగ్ తో ఏర్పాటు చేయాలి. మ్యూజికల్ ఫౌంటెన్ సైతం ఇప్పుడున్న లేటెస్ట్ డిజైన్ తో ఏర్పాటు చేయండి. జెంట్స్, లేడీస్ కు సెపరేట్ గా 6 వాష్ రూం లు ఏర్పాటు చేయండి. రాజీవ్ పార్క్ చుట్టూ పది ఫీట్ల మేర ఫెన్సింగ్ ఏర్పాటు చేయాలి. పార్క్ కు కొత్త ఆర్చ్ ఏర్పాటు చేయండి. కొత్త జిమ్ పరికరాలు ఏర్పాటు చేయండి, జిమ్ ఏర్పాటు చేసే దగ్గ ర పర్మినెంట్ ఫ్లోర్ ఏర్పాటు చేయాలి వాచ్మెన్ రూం ఏర్పాటు చేయండి. పార్క్ లో సేద తీరేందుకు లేటెస్ట్ స్టోన్ బెంచ్ ఏర్పాటు చేయండి. కొత్త గా 160 కేవీ ట్రాన్స్ ఫార్మర్ ఏర్పాటు చేయాల నీ ఎలక్ట్రిసిటీ అధికారులకు సూచన. అక్టోబర్ నెలలో సీఎం రేవంత్ రెడ్డి పర్యటన వుంటుంది. ఆయన చేతుల మీదుగా ప్రారంభోత్సవం చేయిస్తాం, అక్టోబర్ 25 లో గా పనులు పూర్తి కావాలి. యుద్ధ ప్రాతిపదికన పొద్దున, రాత్రి రెండు పూటలా పనులు జరగాలి. ముఖ్యమంత్రి తో పాటు మంత్రి దామోదర్, ఇంచార్జ్ మంత్రి వివేక్ లు హాజరవుతారు. సంగారెడ్డి ప్రజలకు రాజీవ్ పార్క్ అందుబాటు లో లేక, సరైన సౌకర్యాలు లేక పది సంవత్సరాలు దాటి పోయింది. . ప్రజలకు అన్ని సౌకర్యాలతో రాజీవ్ పార్క్ అందు బాటులో కి రావాలిల్లలు ఎంజాయ్ చేసేలా ఫౌంటేన్ ఉండాలి, సాయంత్రం 5 గంటల నుండి 10 గంటల వరకు ఫౌంటేన్ లు వర్క్ మోడ్ లో ఉండాలి పాత మ్యూజికల్ ఫౌంటెన్ స్థానం లో మొత్తం కొత్త గా ఏర్పాటు చేయండి పిల్లల కోసం కొత్త గా మ్యాజిక్ ఫౌంటెన్ ఏర్పాటు చేయాలని కన్సల్టెంట్ ప్రతినిధుల కు సూచనఈనెల 30 న అర్చిటెక్ట్స్ డిజైన్ ఫైనల్ చేసేందుకు హైదరాబాద్ లో కన్సల్టెంట్ ఆఫీస్ లో సమావేశం కావాలని నిర్ణయం. ఈ కార్యక్రమం లో నాయకులు కూన సంతోష్, బొంగుల రవి, కిరణ్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.



# రోడ్డు విస్తరణ కు భూమిలిచ్చాం మాకు న్యాయం చేయండి

## ప్రజావాణి లో పిర్యాదు చేసిన అప్పాజీ పల్లి వాసులు.



**కొల్చారం మేజర్ న్యూస్**

కొల్చారం మండల అప్పాజీపల్లి రైతుల ఆవేదన మెదక్ నుండి హైదరాబాద్ వెళ్లేందుకు వేసిన 765 జాతీయ రహదారి నిర్మాణానికి మా స్వంత పట్టభూములు కోల్పోయమని దీనికి గాను పాత రోడ్డు భూమిని కేటాయిస్తే సాగుచేసుకొని జీవనం గడుపుతామని జిల్లా కలెక్టర్ కు సోమవారం ప్రజావాణి లో అప్పాజీ పల్లి భాదితులు పిర్యాదు చేస్తూ వినతి పత్రం అందజేశారు. మా యొక్క పట్టాభూమిని రోడ్డు విస్తరణలో భాగంగా ఇచ్చినందుకు పాత రోడ్డును మాకు వ్యవసాయము చేసుకొనుటకు గతంలో ప్రభుత్వ అధికారులు హామి ఇవ్వడం జరిగిందన్నారు. అప్పాజిపల్లి గ్రామస్థులం మా యొక్క స్వంత పట్టా వ్యవసాయ భూమి కొల్చారం గ్రామ శివారులో గల సర్వే నెం. 908, 901, 906,905 904 లలోని పట్టా భూమిని రోడ్డు విస్తరణలో భాగంగ మేము ప్రభుత్వానికి ఇచ్చాము. భూమిని మేము రోడ్డుకు ఇచ్చిన సమయంలో గత ప్రభుత్వ ఎమ్మెల్యే మధన్ రెడ్డి , జాయింట్ కలెక్టర్, అర్డీఓ నర్సాపూర్ మరియు స్థానిక కొల్చారం తహసీల్దార్ లు వచ్చి మేము ఇచ్చిన భూమికి బదులుగా పాత రోడ్డులో గల భూమి మాకు ఇచ్చుటకు ఒప్పుకొని అధికారులు హామి ఇవ్వడం జరిగింది. అధికారుల హామీ మేరకు ఇట్టి భూమిని మేము సాగుచేసుకొనుచున్నాము. కాని తేది: 02.09.2025 నాడు కొల్చారం తహసిల్దార్ కార్యాలయానికి చెందిన కొందరు అధికారులు వచ్చి ఇది ప్రభుత్వ భూమి అని ఖడీలు పాతడానికి ప్రయత్నించారు. కావున తమరితో మరోసారి విజ్ఞప్తి చేయడమేమనగా మాకు గతంలో నాయకులు మరియు అధికారులు ఇచ్చిన హామీ మేరకు ఇట్టి భూమిని సాగు చేసుకొనుటకు అధికారులకు అదేశాలు జారీచేసి న్యాయం చేయగలరని కోరుతున్నాం గతంలో కూడా మా గ్రామంలోని ప్రభుత్వ పాఠశాల నిర్మాణము కొరకు "25 గుంటల" పట్టా భూమిని సైతం ఉచితముగా ఇవ్వడం జరిగిందన్నారు. పిర్యాదు చేసిన అప్పాజిపల్లి మాజీ సర్పంచ్ నాయని సునీత వెంకట్ గౌడ్,రైతులు కన్నీబోయిన రామాంజం, కన్నీబోయిన నర్సింలు, యాదయ్య, పోచయ్య ,సురేష్ ,లచ్చయ్య, కన్నీబోయిన యాదయ్య, యాదయ్య తదితరులు ఉన్నారు.

# ముందు అరెస్ట్ చేయడం న్యాయం కాదు .(గిరిజనులు)

**వట్టిపల్లి, సూర్య మేజర్ న్యూస్.**



వట్టిపల్లి మండలంలోని గిరిజ పుత్రులను ముందు అరెస్టు చేయడం అన్యాయమని, మా హక్కులను మేము కాపాడుకోవడం ధర్మం అని, మండల గిరిజనుల అధ్యక్షులు సుభాష్ నాయక్, మాజీ సర్పంచ్ దీప్లా నాయక్ అన్నారు. బాబురావు ఆలోచన విధానము, మాట్లాడే విధానము ఆయన విధేయతకే నిదర్శనం అని ఆరోపించినారు. ఎస్టీ జాబితాలో నుండి తొలగించాలని రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న కుట్రలు చేస్తుంది అన్నారు. చట్టం నంబరు 108 ,తేదీ 18బి09బి 1976 ,ఆర్టికల్ 1950 ప్రకారము అప్పటి మద్రాస్ కోర్టు ఆమోదించింది. ఎరుకల, యనాది, సుగాలీలు ,ఎస్టీ లిస్టులో చేర్చింది అన్నారు. ఈ రోజు రాష్ట్ర ముఖ్యమంత్రి ,రేవంత్ రెడ్డి, ఇల్లు ముట్టడికి బయలుదేరుతున్న గిరిజననాయకులను ఉదయము 5 గంటలకు ముందస్తు అరెస్టు చేసినారు .అరెస్టులతో ఉద్యమాన్ని ఆపలేరని .ఎస్టీ జాబితా నుండి తొలగించవద్దని ప్రభుత్వాన్ని కోరుచున్నామన్నారు. అరెస్టు అయిన వారిలో సుభాష్నాయక్, దీప్లా నాయక్ ఉన్నారు.

# బాలింతలు గర్భిణీ స్త్రీలు పౌష్టికాహారం తీసుకోవాలి..



**పెద్ద శంకరంపేట్ మేజర్ న్యూస్**

బాలింతలు గర్భిణీ స్త్రీలు తప్పనిసరిగా పోషక ఆహారం తీసుకోవాలని అల్లాదుర్గం ఐసిడిఎస్ సిడిపిఓ పద్మలత అన్నారు.. సోమవారం పెద్ద శంకరంపేటలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గర్భిణీలు బాలింతలు తీసుకోవాల్సిన ఆహార పరిస్థితులపై సమావేశం నిర్వహించారు.. మాత శిశు సంరక్షణ కోసం ప్రభుత్వం కృషి చేస్తుందని సంపూర్ణ ఆరోగ్యమే లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు సాగుతుందని ఆమె వివరించారు.. అంగన్వాడి కేంద్రాలలో ప్రభుత్వం ప్రతి సంవత్సరం సెప్టెంబర్ మాసంలో భూషణ్ అభియాన్ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందన్నారు.. తల్లిపాల విశిష్టత పౌష్టికాహారం తీసుకోవడం వల్ల కలిగే ప్రయోజనాలు ఇలాంటి అంశాలపై అవగాహన కల్పించారు.. ఈ కార్యక్రమంలో మండల వైద్యాధికారి షర్ఫోద్దీన్.. వైద్యులు కవిత సునీల్ ఐసిడిఎస్ సూపర్వైజర్ పుష్పలత ఏఎన్ఎంలు అంగన్వాడి టీచర్లు గర్భిణీ స్త్రీలు బాధితులు పాల్గొన్నారు..

# గ్రామపంచాయతీ లో బతుకమ్మ సంబరాలు



**మద్దూర్/మేజర్ న్యూస్....**

మద్దూరు మండలంలోని రేబర్తి గ్రామపంచాయతీ లో పంచాయతీ కార్యదర్శి మాధవ్ జాదవ్ ఆధ్వర్యంలో సోమవారం బతుకమ్మ సంబరాలు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శి మాధవ్ జాదవ్ మాట్లాడుతూ స్వచ్ఛతాహి సేవా కార్యక్రమంలో భాగంగా గ్రామపంచాయతీ ఆవరణలో బతుకమ్మ సంబరాలు కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందన్నారు. ముగ్గుల పోటీతో పాటు వివిధ కార్యక్రమాలు నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నట్లు తెలిపారు. అనంతరం కార్యక్రమంలో పాల్గొన్న మహిళలందరికీ బహుమతులు ప్రధానం చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్, మాజీ వార్డు సభ్యులు గ్రామస్తులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# పోషణ మాసం షెడ్యూల్ బాగంగా ప్రీస్కూల్ పిల్లల పే...

**దుబ్బాక మేజర్ న్యూస్:**

రెంట్స్ కి ఈ సి సి ఇ పైన అవగాహన కల్పించడం జరిగింది.తల్లులకు పోషకాహారం పై అవగాహన గర్భవతులు తీసుకోవాల్సిన జాగ్రత్తలు పిల్లలతో కథలు ప్లాష్ కార్డ్ ఉపయోగించడం, బొమ్మల ప్రదర్శన తల్లి తండ్రులతో చిన్న చిన్న అభ్యాసాలు చేయించడం ఆటపాటల ద్వారా పిల్లలకు ఎలా నేర్పిస్తున్నారు అనే విషయాన్ని తల్లితండ్రులతో పంచుకోవడం చివరగా ప్రతిజ్ఞ చేయించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్ వైజర్ స్వరూప అంగన్వాడి టీచర్ సత్యవతి చైతన్య, సి ఏ తల్లులు కిషోర బాలికలు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబానికి నిత్యావసర సరుకులు అందజేత...

**దుబ్బాక మేజర్ న్యూస్:**



బాధిత కుటుంబానికి అఖిల రాజ్ ఫౌండేషన్ అండగా నిలుస్తోందని ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు కూకట్ పల్లి ఎస్ఐ తౌడ సత్యనారాయణ తెలిపారు. అక్బర్ పేట్, భూముపల్లి మండలం ఖాజీపూర్ గ్రామానికి చెందిన తాళ్ళపల్లి రాజు ఇటీవల మరణించాడు. విషయాన్ని తెలుసుకున్న ఎస్ఐ తౌడ సత్యనారాయణ బాధిత కుటుంబానికి నిత్యావసర సరుకులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరుపేద కుటుంబాలకు ఆదుకోవడమే ధ్యేయంగా అఖిల రాజ్ ఫౌండేషన్ కృషి చేస్తుందన్నారు. మద్యానికి బానిసైన కొన్ని కుటుంబాలు రోడ్డు పాలవుతున్నాయని పేద కుటుంబాలు మద్యానికి బానిస కావొద్దని కోరారు. పేద పిల్లల చదువుకు అఖిల రాజ్ ఫౌండేషన్ ప్రోత్సహిస్తోందని హామీ ఇచ్చారు. పేద పిల్లలకు క్రమశిక్షణతో కూడిన చదువు యువతకు నైపుణ్యం పెంచడానికి ఫౌండేషన్ శక్తి వంచన లేకుండా నిరంతరాయంగా పనిచేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సభ్యులు బండ చిన్న నర్సింలు కంకనాల చంద్రం ఎడవేని లక్ష్మణ్ బిట్ల భాస్కర్ ఇనుప రవి రాళ్ళ బండి ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రారంభమైన దేవీ నవరాత్రి ఉత్సవాలు

**మద్దూర్/మేజర్ న్యూస్.....**

మద్దూరు మండల కేంద్రంతో పాటు మండల వ్యాప్తంగా గ్రామాలలో దేవీ నవరాత్రి ఉత్సవాలు సోమవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. మొదటిరోజు బాల త్రిపుర సుందరి దేవిగా మండపంలో అమ్మవారు కొలువుదీరారు. మద్దూరు మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన అమ్మవారి మండపంలో అర్చకులు పానుగంటి తిరుపతయ్య వైదిక నిర్వహణలో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అర్చకులు మాట్లాడుతూ అమ్మవారికి తొమ్మిది రోజుల పాటు ఈ ప్రత్యేక పూజలు నిర్వహించడం జరుగుతుందని భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై అమ్మవారి కృపకు పాత్రులు కావాలని కోరారు.

# చిన్న వయసులోనే తల్లి తండ్రిలను కోల్పోయిన చిన్నారులు...

**దుబ్బాక మేజర్ న్యూస్:**

చిన్న వయసులోనే తల్లిదండ్రులను కోల్పోయిన దీనస్థితి దుబ్బాక మున్సిపాలిటీ పరిధిలో ఈ సంఘటన చోటు చేసుకుంది తల్లి సంగోజీ పల్లవి(32) బిడ్డకు జన్మనిచ్చి పురిటినొప్పుల్లోనే మరణించడం జరిగింది తదుపరి భార్య చనిపోవడంతో అది జీర్ణించుకోలేక కొద్దికాలంలోనే అనారోగ్యంతో గుర్రై తండ్రి సంగోజీ వెంకటస్వామి (42)మరణించరు పిల్లలు కుమారుడు విశ్వజ్ఞ(8) కూతురు తేజస్విని (6) నాదలుగా మారారు. చుట్టుపక్కల వారు బంధువులు వారిని స్వచ్ఛంద సంస్థలే గాని రాష్ట్ర ప్రభుత్వమే గాని ఎమ్మెల్యే గాని ఎంపీ గాని వారి కుటుంబాన్ని ఆదుకోవాలని కోరుతున్నారు.



# అసాంఘిక కార్యక్రమాలకు అడ్డాగా పాఠశాలలు



**మద్దూరు/మేజర్ న్యూస్....**

అసాంఘిక కార్యక్రమాలకు అడ్డాగా పాఠశాలలు మారాయని మండలంలోని బైరాన్ పల్లి గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు. రాత్రి వేళల్లో కొంతమంది మద్యం సేవించి కాళీ మద్యం సీసాలను వదిలిపెట్టి వెళ్తున్నారని తెలిపారు. అదేవిధంగా పాఠశాలలో ప్యాకెట్లు కూడా లభ్యమైనట్లు ఆందోళన వ్యక్తం చేశారు. రాత్రి వేళలో పోలీసులు పెట్రోలింగ్ చేపట్టకపోవడం వల్లే ఆకతాయిలు రెచ్చిపోతున్నారని గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. దీనిపై తక్షణమే పోలీసు అధికారులు చర్యలు చేపట్టి ఆకతాయిలకు బుద్ధి చెప్పి పాఠశాలల పవిత్రతను కాపాడాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు.

## వాసవి దేవాలయంలో ప్రారంభమైన శరణన్నవరాత్రి వేడుకలు

**సంగారెడ్డి సూర్య మేజర్ న్యూస్**



సంగారెడ్డి పట్టణంలోని వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో శరన్నవరాత్రి వేడుకలు సోమవారం వైభవంగా ప్రారంభమయ్యాయి. తొలి పూజ ఆలయ కమిటీ చైర్మన్ తో పాజి అనంత కిషన్ దంపతుల ఆధ్వర్యంలో జరిగాయి. అమ్మవారికి పంచామృతాలతో ప్రత్యేక కార్యక్రమాలను చేశారు. మొదటిరోజు అమ్మవారిని దుర్గామాత రూపంలో ప్రత్యేకంగా అలంకరించారు. తొలిరోజు పూజలు ఆలయ కమిటీ చైర్మన్ తో పాటు బాలూరి శంకర్, తాటికొండ జగదీశ్వర్, కన్నయ్యగారి మనోహర్, మిరియాల లక్ష్మీనారాయణ, సంతోష్ దంపతులు కూర్చున్నారు. ప్రతిరోజు అమ్మవారిని గొప్ప రూపంలో అలంకరిస్తామని ఆలయ కమిటీ చైర్మన్ తోపాజి అనంత కిషన్ తెలిపారు. భక్తులు అమ్మవారిని అధిక సంఖ్యలో దర్శించుకున్నారు.

## ఘనంగా దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు ప్రారంభం

**సూర్య సంగారెడ్డి మేజర్ న్యూస్**



సోమవారం దేవీ నవరాత్రులు పురస్కరించుకొని నవ దుర్గా భవాని యూత్ గురు నగర్ కాలనీ మరియు కోవూరి నాగరాజు గౌడ్ ఆధ్వర్యంలో అమ్మవారి విగ్రహ స్థాపన చేయడం జరిగింది ఇట్టి ప్రధమ పూజ విగ్రస్థాపన కోడూర్ శరత్ చంద్ర గౌతమి దంపతుల చేతుల మీదుగా జరిగింది ఇట్టి కార్యక్రమానికి భారీ ఎత్తున మహిళలు కాలిని ప్రజలు పూజలో పాలుపంచుకున్నారు ఈరోజు అమ్మవారు శ్రీ బాలా త్రిపుర సుందరి దేవిగా అలంకరణ చేయడం జరిగింది అమ్మవారి ఆశీర్వాదములు అందరిపై ఉండి సుఖసంతోషాలతో జీవించాలని యూత్ సభ్యులు పూజ నిర్వాహకులు అందరూ కోరుకున్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రిలో జనరేటర్ ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే కు వినతి

**సదాశివపేట సూర్య మేజర్ న్యూస్**

సదాశివపేట ప్రభుత్వ ఆసుపత్రిలో జనరేటర్ ఏర్పాటు నిమిత్తం HDS హాస్పిటల్ డివలప్మెంట్ చైర్మన్ స్థానిక ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ కు సోమవారం సంగారెడ్డి ఎమ్మెల్యే క్యాంపు లో సదాశివపేట ప్రభుత్వ ఆసుపత్రి సూపండెంట్ డా. విజయ్ శంకర్ సీనియర్ ఫార్మసీ ఆఫీసర్ భీమ్ రావు పాటిల్ కలసి వినతి పత్రం సమర్పించారు ... ఎమ్మెల్యే చింత ప్రభాకర్ తక్షణమే స్పందించి జనరేటర్ ఏర్పాటు కు తగు చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ..తక్షమే సమస్య పరిష్కారానికి కృషి ఎమ్మెల్యే కు ఆసుపర్డెంట్ , ఆసుపత్రి సిబ్బంది ధన్యవాదాలు తెలిపారు. ..



## పోషక ఆహారాన్ని తీసుకోవాలి



**మిరుదొడ్డి, మేజర్ న్యూస్.....**

పోషణ మాసం షెడ్యూల్ లో బాగంగా సోమవారం రోజున ఐసిడిఎస్ దుబ్బాక ప్రాజెక్ట్ మిరుదొడ్డి సెక్టార్ లోని మిరుదొడ్డి ఒకటవ అంగన్వాడీ కేంద్రంలో పోషణ మాసం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. అంగన్వాడీ టీచర్ తోట పున్నమ్మ పోషక మాసం పై తల్లి దండ్రులకు అవగాహన కల్పించారు.అనంతరం ఐసిడిఎస్ సూపర్ వైజర్ రేణుక మాట్లాడుతూ ఇందులో పోషక ఆహారం సకాలంలో తీసుకోవాలని అన్నారు .పరిశుభ్రమయినా వాతావరణం సురక్షితమయినా త్రాగు నీరు ఆరోగ్యానికి ప్రధానమని తెలిపారు. 3 నుండి 6 సంవత్సరాలు పిల్లలకి ఆటలు ,పాటలు, కథలు , సృజనాత్మకతతో కూడిన శాస్త్రీయ పరిజ్ఞానం కార్యక్రమాలు చేసిచిన్నారుల తో చేయించి తల్లీ తండ్రులకి చూపించడం జరిగింది. ఈ కార్యక్రమం లో హెల్పేర్ గౌసియా తోపాటు పిల్లల తల్లీ తండ్రులు, గర్భవతులు ,బాలింతలు పాల్గొన్నారు.

## భర్త ఇంటిముందు భార్య ధర్నా.....

**మద్దూర్/దూల్మిట్ట,మేజర్ న్యూస్...**

భార్య ఉండగానే భర్త రెండో పెళ్లి చేసుకున్నాడని తమకు న్యాయం చేయాలని అత్తగారి ఇంటి ముందు ధర్నా చేసిన సంఘటన దూల్మిట్ట మండల కేంద్రంలో సోమవారం చోటుచేసుకుంది. పూర్తి వివరాల్లోకి వెళితే జనగామ జిల్లా నెల్లుట్ల గ్రామానికి చెందిన సుప్రియ తో 2018 సంవత్సరంలో దూల్మిట్ట గ్రామానికి చెందిన నాచగోని వెంకటేష్ తో వివాహం జరిగింది. వీరికి 2019లో కుమారుడు వివేక్ జన్మించాడు. ఈ క్రమంలో భార్యాభర్తల మధ్య గొడవలు ప్రారంభమయ్యాయి. సుప్రియ భర్తతోపాటు అత్తమామలపై గృహహింస కేసులు పెట్టింది. 2022లో సుప్రియ కు కోర్టులో న్యాయం జరగకపోవడంతో సుప్రియ హైకోర్టును ఆశ్రయించింది. అప్పటినుండి భార్యాభర్తలు వేరువేరుగా ఉంటున్నారు. 2024లో వెంకటేష్ మరో అమ్మాయిని వివాహం చేసుకున్నాడు. దీంతో సుప్రియ తనకు తన కుమారునికి న్యాయం చేయాలని పెద్దమనుషులను ఆశ్రయించింది. అయినప్పటికీ జరగకపోవడంతో సోమవారం తన కుమారుడు కుటుంబ సభ్యులు బంధువులు మహిళా సంఘాల సభ్యులతో కలిసి దూల్మిట్టలోని భర్త ఇంటి ముందు సుప్రియ ధర్నాకు దిగింది. విషయం తెలుసుకున్న చేర్యాల సిఐ శ్రీను సంఘటన స్థలానికి చేరుకొని న్యాయం జరిగే విధంగా చూస్తామని హామీ ఇవ్వడంతో సుప్రియ ఆందోళన విరమించింది.



## గౌడ సంఘం ఆధ్వర్యంలో దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు......

**కుకునూరుపల్లి,మేజర్ న్యూస్...**



దుర్గాదేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా సోమవారం కుకునూరుపల్లి మండల కేంద్రంలోని గౌడ సంఘం ఆధ్వర్యంలో శ్రీ రేణుక ఎల్లమ్మ దేవాలయంలో ఘనంగా ప్రారంభమయ్యాయి.ఆలయ పూజారి శివ,శ్రీ రేణుక ఎల్లమ్మ అమ్మవారికి ప్రత్యేకగా అలంకరించారు.మొదటిరోజున శ్రీ బాలాత్రిపుర సుందరి దేవిగా భక్తులకు దర్శనమిచ్చారు. దేవాలయంలో దుర్గాదేవిని నెలకొల్పి,ప్రత్యేక పూజలు నిర్వహించారు.పెద్ద సంఖ్యలో మహిళలు పాల్గొని అమ్మవారిని దర్శించుకొని కొబ్బరికాయలు కొట్టి మొక్కలు సమర్పించారు.దేవి శరన్నవరాత్రులు ఉత్సవాల సందర్భంగా తొమ్మిది రోజులపాటు ఆలయంలో ప్రత్యేక పూజ కార్యక్రమాలు జరుగుతాయని భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులు కావాలని గౌడ సంఘం సభ్యులు కోరారు.

## విద్యుత్ షాక్ తో కాంట్రాక్ట్ ఉద్యోగి కి తీవ్ర గాయాలు.

**అమీన్ పూర్ మేజర్ న్యూస్**



అమీన్ పూర్ మున్సిపల్ పరిధిలోని శ్రీ వాణి నగర్ వేదిరి టౌన్షిప్ లోని సబ్ స్టేషన్ లో విధులు నిర్వహిస్తుండగా ప్రమాదం సంభవించింది.విద్యుత్ షాక్ తో కాంట్రాక్టు ఉద్యోగి ప్రకాష్ ,మొఖం తీవ్రంగా కాలడంతో,వెంటనే అప్రమత్తమైన సిబ్బంది మదినగూడ లోని ప్రైవేట్ ఆస్పత్రి తరలించారు. ప్రకాష్ అనే కార్మికుడు గత ఐదు ఏళ్లుగా అమీన్పూర్ సబ్స్టేషన్ పరిధిలో విధులు నిర్వహిస్తున్నారని తోటి కార్మికులు తెలిపారు. విద్యుత్ అధికారి వెంకట్రాంరెడ్డి వివరణ కోరగా, పై అధికారులకు సమాచారం ఇవ్వకుండా అతను ఎల్ సి తీసుకోకుండా విధులు నిర్వహించడంతో ప్రమాదం సంభవించింది,అని ఆయన తెలిపారు.భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు జరగకుండా జాగ్రత్త చర్యలు చేపడుతామని ఆయన తెలిపారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ

**కొండాపూర్ మేజర్ న్యూస్**

కొండాపూర్ మండల పరిధిలోని వివిధ గ్రామాలకు చెందిన 16 మంది లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ కింద రూ.11 లక్షల 74 వేల చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమం నిర్మల జగ్గారెడ్డి ఆధ్వర్యంలో జరిగింది. టీజీఐఐసీ చైర్మన్, వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి సహకారంతో చెప్పులను పంపించడం జరిగిందని ఆత్మ కమిటీ చైర్మన్ వై ప్రభు తెలిపారు ఈ కార్యక్రమంలో, గొల్లపల్లి సొసైటీ చైర్మన్ శ్రీకాంత్ రెడ్డి, కొండాపూర్ మాజీ ఎంపిటిసి నర్సింహారెడ్డి, మారేపల్లి మాజీ సర్పంచ్ వెంకటేశం గౌడ్, హరిదాస్ పూర్ మాజీ సర్పంచ్ నర్సింలు, హరిదాస్ పూర్ మాజీ ఎంపిటిసి కిషన్ తదితరులు పాల్గొన్నారు. ప్రజల అవసరాలను గుర్తించి, సంక్షేమం పట్ల కట్టుబడి ఉన్న ప్రభుత్వ విధానాల ఫలితమే ఈ సహాయం అని నాయకులు పేర్కొన్నారు.

# రాష్ట్రంలో ఖాళీగా ఉన్న మండల విద్యాధికారి పోస్టులు భర్తీ చేయాలి

## విద్యా వ్యవస్థను బాగుపరచాలి

## సీనియర్ ఉపాధ్యాయులకు మండల విద్యాధికారిగా ప్రమోషన్లు వెంటనే ఇవ్వాలి

## పిఆర్టియు రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు ఎల్ .మల్లారెడ్డి



**మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి**

క్షేత్రస్థాయిలో పాఠశాలల పర్యవేక్షణ చూసే బాధ్యత మండల విద్యాధికారులదే అని , అలాంటి మండల విద్యాధికారుల ప్రమోషన్లు ఇచ్చి ఇప్పటికి 20 సంవత్సరాలు దాటింది, అని అప్పటినుండి ఇప్పటివరకు పదవి విరమణ పొందిన ఎంఈఓల స్థానంలో మండలంలోని సీనియర్ ప్రధానోపాధ్యాయులు ఇన్చార్జులుగా క్షేత్రస్థాయిలో పాఠశాలల పర్యవేక్షణ అరకొరగా నడుస్తుందనీ , ప్రస్తుతం రాష్ట్రంలో 612 మండలాలకు గాను 12 మంది రెగ్యులర్ ఎంఈవోలు మాత్రమే ఉన్నారని , ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం మరియు విద్యాశాఖ అధికారులు ఈ విషయంలో తగిన చర్యలు తీసుకొని మండల విద్యాధికారుల పోస్టులు ప్రమోషన్ల ద్వారా భర్తీ చేయాలని ఆయన సోమవారం రోజు మెదక్ జిల్లా కేంద్రంలో మాట్లాడుతూ..2005 తర్వాత పదవి విరమణ పొందిన మండల విద్యాధికారుల స్థానంలో ప్రమోషన్స్ ద్వారా మళ్లీ మండల విద్యాధికారులను నియమించడానికి, ప్రభుత్వ మరియు స్థానిక సంస్థల ఉపాధ్యాయుల మధ్య ఏర్పడిన ఉమ్మడి సర్వీసు నిబంధనల సమస్య అడ్డంకిగా మారడంతో పరిస్థితి 20 సంవత్సరాలుగా ఎక్కడ వేసిన గొంగడి అక్కడనే అన్నట్టుగా ఉంది అని, ఇప్పటికైనా ప్రభుత్వం ఉమ్మడి సర్వీసు నిబంధనల విషయంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మాదిరి ప్రభుత్వ మరియు స్థానిక సంస్థల ఉపాధ్యాయులకు రెండు ఎంఈఓ పోస్టులు, ఒకటి సూపర్వైజరీ మరియు మరొకటి అడ్మినిస్ట్రేటివ్ గా ఇచ్చి పాఠశాల విద్యను గాడిలో పెట్టాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందనీ , ఒకప్పుడు మండలంలో కేవలం 20 నుంచి 30 పాఠశాలలు మాత్రమే ఉండేవి, ప్రస్తుతం ఏ మండలం తీసుకున్న కనీసం 50 ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు ఉన్నాయి. వాటి క్షేత్రస్థాయి పర్యవేక్షణ %వీజూ% లది,కాబట్టి 50 పాఠశాలల పర్యవేక్షణ కేవలం ఒక్క ఎంఈఓతో సాధ్యం కాదు, కాలానుగుణంగా, పరిస్థితులకు అనుగుణంగా ప్రతి మండలంలో తప్పనిసరిగా ఇద్దరు మండల విద్యాధికారులు ఉండాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందనీ , ఎందుకంటే ఇప్పటికే ప్రభుత్వం అన్ని మండలాలకు మండల విద్యాధికారుల పోస్టులు మంజూరు చేసింది. ఇప్పుడు అదనంగా మరొక మండల విద్యాధికారి పోస్టు మంజూరు చేస్తూ, మొత్తంగా 1224 మంది సీనియర్ ఉపాధ్యాయులకు మండల విద్యాధికారులుగా ప్రమోషన్ ఇవ్వడం వల్ల పర్యవేక్షణను పటిష్టం చేసి, పాఠశాల విద్యను బలోపేతం చేయడం ద్వారా, ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యను అందించడానికి అవకాశం ఉంటుంది అని , కాబట్టి ఇంతటి అతిముఖ్యమైన పరిష్కరించాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు.

# రక్తదాన శిబిరం ఏర్పాటు చేయడం అభినందనీయం

## ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి



**రామచంద్రాపురం మేజర్ న్యూస్**

రక్తదాన శిబిరం ఏర్పాటు చేయడం అభినందనీయమని పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. రామచంద్రాపురం సీనియర్ నాయకులు పరమేష్ యాదవ్ జన్మదినం పురస్కరించుకొని సండే మార్కెట్లో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరం, ఉచిత వైద్య శిబిరాలను ఎంఎల్ఏ జిఎంఆర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జిఎంఆర్ మాట్లాడుతూ పుట్టినరోజు పురస్కరించుకొని సేవా కార్యక్రమాలు నిర్వహించడం పట్ల ఆయన అభినందనలు తెలిపారు. అనంతరం కేక్ కట్ చేసి పరమేష్ యాదవ్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ అంజయ్య యాదవ్, సీనియర్ నాయకులు ఐలేష్ యాదవ్, గోవింద్ యాదవ్, రాజు, శ్రీకాంత్ రెడ్డి, జైపాల్,విశాల్,భిక్షపతి, తదితరులు పాల్గొన్నారు



# ఎస్టీయు టిఎస్ మెదక్ జిల్లా నూతన కార్యవర్గం ఎన్నిక

## నూతన జిల్లా అధ్యక్షులుగా రాజగోపాల్ గౌడ్

**మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి**



ఎస్టీయు టిఎస్ మెదక్ జిల్లా నూతన కార్యవర్గాన్ని సోమవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఎస్టియు టిఎస్ మెదక్ జిల్లా శాఖ కౌన్సిల్ సమావేశం మెదక్ పట్టణంలోని ఎస్టీయు భవన్ లో జరిగింది. ఈ సందర్భంగా జరిగిన ఎన్నికల్లో మెదక్ జిల్లా అధ్యక్షులుగా రాజగోపాల్ గౌడ్ ప్రధాన కార్యదర్శిగా నరేష్ ఆర్థిక కార్యదర్శిగా కిష్టయ్య రాష్ట్ర కౌన్సిలర్లుగా శ్రీనివాస్ పోచయ్య మహేందర్ రెడ్డి రాజ జిల్లా అసోసియేట్ అధ్యక్షుడిగా కుమార్ శివప్రసాద్ జిల్లా అదనపు ప్రధాన కార్యదర్శిగా అశోకు రెడ్డి వేణుగోపాల్ జిల్లా ఉపాధ్యక్షులుగా చల్లా రవి భూపతి గౌడ్ అశోక్ నర్సింలు అరుణ్ కుమార్ రమేష్ గౌడ్ శ్రీనివాస్ జిల్లా కార్యదర్శిగా మాయ చారి పాండు సుభాష్ దుర్గ రాములు తదితరులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఉపాధ్యాయ,విద్యారంగ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని నూతన అధ్యక్షులు రాజగోపాల్ గౌడ్ తెలిపారు.



# కళాశాలలో ఉత్తీర్ణత శాతం పెంచాలి



**రామాయంపేట మేజర్ న్యూస్**

రామాయంపేట ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఉత్తీర్ణత శాతం పెరిగేందుకు తగు చర్యలు తీసుకోవాలని జిల్లా ఇంటర్ విద్యాశాఖ అధికారి మాధవి సూచించారు సోమవారం ప్రభుత్వ జూనియర్ కళాశాలను ఆమె తనిఖీ చేశారు ఈ సందర్భంగా పలు రికార్డులను పరిశీలించారు అనంతరం మాట్లాడుతూ కళాశాలకు విద్యార్థులు రెగ్యులర్గా వచ్చే విధంగా చూడాలన్నారు ప్రస్తుతం విద్యార్థులకు సైతం ఫేస్ రికగ్నైజేషన్ సిస్టం ద్వారా అటెండెన్స్ తీసుకోవడం జరుగుతుందన్నారు కళాశాలకు రాని విద్యార్థులు వచ్చే విధంగా చూడాలన్నారు ప్రతి విద్యార్థి పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకొని మెరుగైన ఫలితాలు సాధించే విధంగా చూడవలసిన బాధ్యత ఎంతైనా ఉందన్నారు ప్రతి ఒక్కరూ సమయపాలన పాటిస్తూ విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో విద్యాబోధన అందించాలన్నారు ప్రస్తుతం అడ్మిషన్ ప్రక్రియ పూర్తయినందున విద్యార్థులకు స్టడీ అవర్స్ తీసుకోవాలని చెప్పారు సైన్స్ విద్యార్థులకు ప్రాక్టికల్స్ చేయించాలని తెలిపారు కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు సిబ్బంది ఉన్నారు

# బాల త్రిపుర సుందరిదేవిగా ముమ్మదేవి అమ్మవారు

**రాయికోడ్, సూర్య మేజర్ న్యూస్**

మండల వ్యాప్తంగా సోమవారం నుండి శరన్నవరాత్రి ఉత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి, మండలకేంద్రమైనరాయికోడ్ లోని ముమ్మదేవి అమ్మవారికి అర్చకులు సఖరామ్ జోషి,సందీప్ జోషి ఆధ్వర్యంలోవేకువజామున సుప్రభాత సేవతో మేలుకొలుపి అనంతరం భక్తులు డప్పుచప్పులతో వెళ్లి వాగుకు పూజాకార్యక్రమాలు చేసి గంగజలాన్ని తెచ్చి అర్చకుల వేదమంత్రోచ్చరణలతో అభిషేకం,అలంకరణ సేవ,తదుపరి నైవేద్యం సమర్పణ,మహా హారతి ఇచ్చారు, అనంతరం మొదటిరోజు బాల త్రిపుర సుందరిదేవిగా దర్శనమిచ్చిన అమ్మవారిని భక్తులు దర్శించుకుని తీర్థప్రసాదాలను స్వీకరించారు, అలాగే ప్రతిరోజు ఆలయ సన్నిధిలో సాయంత్రం 6:30నిమిషాలకు అమ్మవారి స్వరూపం అగు శ్రీచక్రం కు కుంకుమార్చన చేసి హారతి ఇవ్వడం,రాత్రి వివిధ గ్రామాల భజన మండలి సభ్యులచే భజన చేయడం జరుగుతుందని ఆలయ ఉత్సవ కమిటీ నిర్వాహకులు తెలిపారు,అలాగే పలు గ్రామాల్లో అమ్మవారి విగ్రహాలను ప్రతిష్ఠించి నవరాత్రులు నిత్యపూజలు చేయాడం జరుగుతుంది.





# దుర్గమాత కలశ ప్రతిష్టాపన

**రామాయంపేట మేజర్ న్యూస్**

నిజాంపేట మండల పరిధిలోని చల్మెడ శ్రీ తిరుమల స్వామి ఆలయంలో దేవి శరన్నవరాత్రుల సందర్భంగా ఆలయంలో దుర్గామాత కలశ ప్రతిష్టాపన కార్యక్రమం చేపట్టామని ఆలయ పురోహితులు వెంకటరమణ శర్మ అన్నారు. ప్రతి సంవత్సరం దుర్గామాత నవరాత్రుల సందర్భంగా మొదటిరోజు కలశం ప్రతిష్టాపన కార్యక్రమం చేపట్టి తొమ్మిది రోజులపాటు పూజల అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ అక్క పల్లి రాంరెడ్డి, డైరెక్టర్లు బాజా రమేష్,కాకి రాజయ్య, సంగెపు నారాయణ,పాల్గొన్నారు.

# మా కాలనీలో వైన్స్ వద్దు...

## ప్రజావాణిలో కాలనీవాసుల ఫిర్యాదు





**సంగారెడ్డి సూర్య మేజర్ న్యూస్**

సంగారెడ్డి పట్టణంలోని 37వ వార్డు వీరభద్రనగర్ కాలనీలో మైత్రి వైన్స్ అసాంఘిక కార్యక్రమాలకు అడ్డాగా మారిందని కాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నిబంధనలను ఉల్లంఘిస్తూ వైన్స్‌ను నడుపుతున్న నిర్వాహకులపై ఇప్పటి వరకు అధికారుల నుంచి ఎలాంటి చర్యలు లేవని స్థానికులు తెలిపారు. మహిళలు కాలనీకు వెళ్లాలంటే తాగుబోతులు రోడ్డుపైనే తాగి పడుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.కాలనీవాసులు పలుమార్లు ఫిర్యాదులు చేసినప్పటికీ ఫలితం లేకపోవడంతో, ఈ విషయాన్ని ప్రజావాణిలో వినతి పత్రం ద్వారా జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. కాలనీలోని శాంతి భద్రతలకు భంగం కలగకుండా, మైత్రి వైన్స్‌ను తక్షణమే వేరే ప్రదేశానికి తరలించాలని వారు కోరుతున్నారు.ఈ కార్యక్రమంలో సీనియర్ అడ్వకేట్ అనంతరావు కులకర్ణి, గో .వీరన్న ,ప్రసాది రవిశంకర్,మనోహర్, పి.ఎస్. కుమార్, ప్రభాకర్, నాగరాజ్, సంతోష్, శ్రీనివాస్, జనార్ధన్ గౌడ్ ,చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## కలశ యాత్రలో పాల్గొన్న మాజీ కౌన్సిలర్ వి.చంద్రారెడ్డి



**జిన్నారం మేజర్ న్యూస్:**

బొల్లారం మున్సిపల్ పరిధిలో నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ఉత్తరాది రాష్ట్రానికి చెందిన ప్రజలు అత్యంత భక్తిశ్రద్ధలతో జరుపుకునే కలశ యాత్రను సీనియర్ కాంగ్రెస్ నాయకులు, మున్సిపల్ మాజీ కౌన్సిలర్ వి.చంద్రారెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఉత్తరాదికి చెందిన మహిళలు కలశాలను తలపై ధరించి మున్సిపల్ వీధులలో భారీ ఊరేగింపు నిర్వహించారు. అనంతరం స్థానిక దుర్గామాత ఆలయంలో అమ్మవారిని పవిత్ర జలాలతో అభిషేకం చేశారు. ఈ సందర్భంగా మహిళలతో కలిసి దుర్గామాత ఆలయ కమిటీ చైర్మన్, మాజీ కౌన్సిలర్ వి.చంద్రారెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... ఉత్తరాది ప్రజల ఆచార సాంప్రదాయాలను ప్రతి ఏటా కొనసాగిస్తూ సంపూర్ణ సహాయ సహకారాలను అందిస్తున్నట్లు తెలిపారు. శక్తి స్వరూపిణి దుర్గాదేవి ఆశీస్సులతో ప్రజలంతా ఆయురారోగ్యాలతో సంతోషంగా ఉండాలని ఆకాంక్షించారు. కలశ యాత్రలో పాల్గొన్న మహిళలకు శరన్నవరాత్రుల శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ అనిల్ కుమార్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ గోపాలమ్మ, దుర్గామాత ఆలయ కమిటీ సభ్యులు దీననాథ్, రాజారామ్, శ్రీమన్నారాయణ, జె.జె సింగ్, విజయ్, కార్మిక నాయకులు లఖన్, ఉద్యానంద్, తివారి, మా అంబి మహిళా సేవా సమితి సభ్యులు, మహిళలు, భక్తులు పాల్గొన్నారు.

## వార్డులలో జోరుగా సాగుతున్న స్వచ్ఛతాహి సేవా కార్యక్రమాలు

**జిన్నారం మేజర్ న్యూస్:**



బొల్లారం మున్సిపాలిటీ పరిధిలో కమిషనర్ బి.కిషన్ ఆదేశాల మేరకు శానిటరీ ఇన్స్పెక్టర్ వినోద్ కుమార్ ఆధ్వర్యంలో సోమవారం పారిశుద్ధ్య సిబ్బంది స్వచ్ఛతహి సేవా కార్యక్రమాలను చేపట్టారు. ఈ సందర్భంగా స్థానిక మాధవానికుంట పరిసరాలను చెత్తా చెదారం తీసివేసి శుభ్రం చేశారు. అనంతరం హనుమాన్ దేవాలయం నుంచి ఐటీసీ కంపెనీకి వెళ్లే దారిలో రోడ్డుపైకి విస్తరించిన చెట్ల కొమ్మలను తొలగించారు. 16వ వార్డులో మార్కెట్ వెనకాల జెసిబి ట్రాక్టర్ల సహాయంతో పేరుకుపోయిన చెత్తను పోగుచేసి డంపింగ్ యార్డ్ కు తరలించారు. స్వచ్ఛతే ఆరోగ్య మంత్రమని, ప్రతి చోటా జరిగే స్వచ్ఛత కార్యక్రమాల్లో స్థానికులు భాగస్వాములు కావాలని అధికారులు విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ పారిశుద్ధ్య సిబ్బంది స్థానికులు పాల్గొన్నారు.

## సిసి రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే

**అమీన్ పూర్ మేజర్ న్యూస్**



అమీన్ పూర్ మున్సిపల్ పరిధిలోని పటేల్ కూడా సిద్ధార్థ ఎంక్లేవ్ కాలనీలో మాజీ ఎంపీపీ దేవానంద్ ముదిరాజ్, 5 లక్షల రూపాయల సొంత నిధులతో సీసీ రోడ్డు నిర్మాణ పనులకు సోమవారం స్థానిక ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డితో కలిసి శంకుస్థాపన చేశారు. అమీన్ పూర్ మున్సిపల్ పరిధిలో నూతనంగా వెలుస్తున్న కాలనీల మౌలిక వసతుల కల్పన కు ప్రథమ ప్రాధాన్యత ఇస్తున్నామని ఆయన తెలిపారు. పటేల్ గూడ అభివృద్ధికి తన వంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి సుధాకర్ రెడ్డి, మాజీ సర్పంచ్ నితీష శ్రీకాంత్ ముదిరాజ్, కాలనీ అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## వరద ఉధృతికి గల్లంతైన వ్యక్తి మృతి

**రాయికోడ్, సూర్య మేజర్ న్యూస్**



మండలంలోని కుస్నూర్ గ్రామానికి చెందిన ముదిరాజ్ కృష్ణ తండ్రి అంజయ్య వయసు 44 సంవత్సరాలు ఆదివారం నాడు రాయికోడ్ చౌరస్తా లో కూరగాయలు సంతకు వెళ్లి తిరిగి ప్రయాణంలో సాయంత్రం నాలుగు గంటల 30 నిమిషాలకు కూరగాయలు తీసుకువస్తానని తన ఇంటి నుండి బయలుదేరి ప్రతి ఆదివారం నాడు రాయికోడ్ చౌరస్తాలో జరిగే సంతకు వెళ్లి కూరగాయలు కొనుక్కొని తిరిగి సాయంత్రం అందాజా ఐదు గంటల 30 నిమిషాల సమయంలో కుష్నూర్ గ్రామానికి వెళుతుండగా మార్గమధ్యలో గల కుస్నూర్ బ్రిడ్జి వద్ద రాగానే బ్రిడ్జిపై గల గుంతలను తప్పించే క్రమంలో తను వస్తున్న టీవీఎస్ ఎక్సెల్ వాహనం ప్రమాదవశాత్తు అదుపుతప్పి నీటి ప్రవాహంలో పడి నీటి ప్రవాహానికి కొట్టుకొని పోయినాడు. అతని ఆచూకీ గురించి పోలీసు పోలీసు వారు ఎన్డీఆర్ఎఫ్ మరియు గ్రామస్తుల సహాయంతో సహాయక చర్యలు చేపట్టి 22 9 2025 నాడు సమయం అందాజా ఉదయం 11 గంటల సమయంలో వందూరు మాడ వాగు దగ్గర శవమై తేలిన ముదిరాజ్ కృష్ణ యొక్క శవాన్ని గుర్తించినారు వెంటనే పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని జహీరాబాద్ తరలించి పోస్టుమార్టం అనంతరం పోలీసు శాఖ వారు మృతదేహాన్ని రక్త బంధువులకు అప్పగించడం జరిగింది మృతిడి యొక్క భార్య అయిన జానమ్మ గారి ఫిర్యాదు మేరకు పోలీస్ స్టేషన్ నందు క్రైమ్ నెంబర్ 88/2025 క్రింద మరియు అండర్ సెక్షన్ 194 %దీచీూా% కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ చైతన్య కిరణ్ తెలిపారు



## బాలా త్రిపుర సుందరి దేవిగా వావిలాల రేణుక ఎల్లమ్మ దర్శనం

**జిన్నారం మేజర్ న్యూస్:**



గడ్డపోతారం మున్సిపల్ పరిధిలోని వావిలాల గ్రామ సమీపంలోని నందిని గోశాల ఫార్మ్, వ్యవసాయ క్షేత్రాల్లో వెలసిన శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయంలో దేవి శరన్నవరాత్రులు సోమవారం భక్తిశ్రద్ధలతో ప్రారంభమయ్యాయి. ఉత్సవాల్లో భాగంగా మొదటి రోజు అమ్మవారు బాలా త్రిపుర సుందరి దేవిగా భక్తులకు దర్శనమిచ్చారు. ఆలయ వ్యవస్థాపకులు మాజీ ఎంపీపీ రవీందర్ గౌడ్ ఆధ్వర్యంలో అమ్మవారికి నిర్వహించిన ప్రత్యేక పూజలు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# నూతన రెస్టారెంట్ ప్రారంభోత్సవంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే

**నారాయణఖేడ్ మేజర్ న్యూస్**



నారాయణఖేడ్ నియోజకవర్గ మున్సిపల్ పట్టణంలో ప్రభాకర్ కురుమ సోదరులు దుర్గేష్ నూతనంగా ఏర్పాటు చేసిన కార్తికేయ రెస్టారెంట్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి హాజరై వారికి శుభాకాంక్షలు తెలియజేసిన నారాయణఖేడ్ మాజీ శాసనసభ్యులు మహారెడ్డి భూపాల్ రెడ్డి ఈ కార్యక్రమంలో వారి వెంట మండల పార్టీ అధ్యక్షులు విఠల్ రావు పటేల్, పండరి మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ పరశురాం, పట్టణ పార్టీ అధ్యక్షులు నగేష్ సెట్ మాజీ సర్పంచ్ సంగప్ప, నాయకులు సంజీవ్ కుమార్, కొమ్ము శేఖర్ చింటూ నరేష్, సంతోష్ కురుమ, శ్రీనివాస్ రెడ్డి రాములు, వెంకట్ నాయక్ సలీం, తదితరులు పాల్గొన్నారు

# తుల్జా భవాని మాత విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే

**నారాయణఖేడ్ మేజర్ న్యూస్**



నారాయణఖేడ్ నియోజకవర్గం లోని నాగల్ గిద్ద మండలం మేఘనాయక్ తండ ఇరాక్ పల్లి లో దేవిదాస్ మహారాజు ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించిన ఆలయంలో సోమవారం తుల్జా భవాని మాత విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమానికి హాజరై అమ్మవారిని దర్శించుకోని ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు స్వీకరించి నారాయణఖేడ్ ప్రజలు ఎల్లప్పుడూ బాగుండాలని ఆ అమ్మవారిని కోరుకున్న నారాయణఖేడ్ మాజీ శాసనసభ్యులు మహారెడ్డి భూపాల్ రెడ్డి ఈ కార్యక్రమంలో వారి వెంట సంగ్రామ్ మహారాజ్ మాజీ జడ్పీటీసీ లక్ష్మీబాయి రవీందర్ నాయక్, మండల పార్టీ అధ్యక్షులు పండరి, మాజీ మండల కో ఆప్షన్ సభ్యులు సద్దాం, మాజీ సర్పంచ్ శివరాం, నాయకులు సంజీవ్ కుమార్, నాగిరెడ్డి, వెంకట్ నాయక్, లక్ష్మణ్ నాయక్ దిగంబర్, తదితరులు పాల్గొన్నారు



# పట్నం మాణిక్యం జన్మదినం సందర్భంగా గవర్నమెంట్ హాస్పిటల్ లో అన్న ప్రసాద వితరణ





**సంగారెడ్డి సూర్య మేజర్ న్యూస్**

అన్నం పరబ్రహ్మ స్వరూపం, దేవుడు అందరినీ ఒకేలాగా పుట్టించలేదు కానీ ఆకలిని మాత్రం ఒకే విధంగా పుట్టించాడు. ఆకలి అన్నవారికి మనం పట్టెడన్నం పెడదాము, వారి అలసిన కన్నుల్లో ఆనందాన్ని చూద్దాం అంటూ, "పట్నం మాణిక్యం ఫౌండేషన్" గత కొన్ని సంవత్సరాలుగా అన్నదానం చేస్తూనే ఉంది. సోమవారం పట్నం మాణిక్యం, డిసిసిబి వైస్ చైర్మన్ ఉమ్మడి మెదక్ జిల్లా జన్మదిన సందర్భంగా సంగారెడ్డి పట్టణం ప్రభుత్వాసుపత్రిలోని వందలాదిమందికి అన్నదానం, పండ్ల పంపిణీ చేసి తమ ప్రియతమ నాయకునికి కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన సంగారెడ్డి నియోజకవర్గం పిఎంకె యువసేన నాయకులు. ఈ కార్యక్రమంలోని టిఆర్ఎస్ నాయకులు, పిఎంకె యువసేన నాయకులు మధు, సాయి బాషా మరియు భారీ ఎత్తున కార్యకర్తలు పాల్గొన్నారు.


## బాల త్రిపుర సుందరి దేవిగా..

**న్యాల్కల్, మేజర్ న్యూస్ ....**



దేవీ శరన్నవరాత్రోత్సవాల్లో భాగంగా మండల కేంద్రమైన న్యాల్ కల్ లో గల భవాని ఆలయం లో అమ్మవారు బాల త్రిపుర సుందరి దేవిగా భక్తులకు దర్శన మిచ్చింది. ఈ సందర్భంగా అమ్మవారికి కుంకుమ పూజ, అలంకారం, అన్నదానం చేశారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని ఏర్పాట్లు చేశారు. మండపంలో అర్చనలు, అభిషేకాలు వివిధపూజా కార్యక్రమాలు నిర్వహించారు.

# హడలెత్తిస్తున్న వీధి కుక్కలు



**జిన్నారం మేజర్ న్యూస్:**

జిన్నారం మున్సిపల్ కేంద్రంలో రోజురోజుకు వీధి కుక్కల బెడద తీవ్రతరమవుతోంది. ఎక్కడ ఒకచోట జనం కుక్క కాటుకు గురవడమే కాకుండా భయాందోళనకు గురవుతున్నారు. ఎటువైపు నుంచి కుక్క దాడి చేస్తుందోనని జనం హడలెత్తిపోతున్నారు. గ్రామాలు, పట్టణాల్లోనూ ఇదే పరిస్థితి నెలకొంది. మున్సిపల్ కేంద్రంలో సోమవారం ఉదయం ద్విచక్ర వాహనంపై వెళ్తున్న వ్యక్తికి ఓ వీధి కుక్క అడ్డు రావడంతో ప్రమాదానికి గురయ్యాడు. దీంతో అతడికి తీవ్ర గాయాలయ్యాయి. మున్సిపాలిటీలో కుక్కల బెడద నివారణకు అధికారులు అలసత్వాన్ని ప్రదర్శిస్తున్నారని స్థానికులు మండిపడుతున్నారు. వీధి కుక్కలు రెచ్చిపోతుండడంతో ప్రాణభయంతో ప్రయాణించాల్సి వస్తుందని వాహనదారులు పాదచారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి వీధి కుక్కల బెడద నుంచి విముక్తి కలిగించాలని మున్సిపల్ ప్రజలు మున్సిపల్ అధికారులకు విజ్ఞప్తి చేస్తున్నారు.

# నూతన హోటల్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే



**నారాయణఖేడ్ మేజర్ న్యూస్**

నారాయణఖేడ్ నియోజకవర్గం మున్సిపల్ పట్టణంలోని బైపాస్ రోడ్డులో ప్రభాకర్ కురుమ సోదరులు దుర్గేష్ కురుమ నూతన%శీ%గా కార్తీకేయ రెస్టారెంట్ (హోటల్) ఏర్పాటు చేసినందున హోటల్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో సోమవారం పాల్గొని హోటల్ యాజమాన్యనికి శుభాకాంక్షలు తెలియజేసిన నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి ఈ కార్యక్రమంలో వారి వెంట మున్సిపల్ తాజా మాజీ వైస్ చైర్మన్ దారం శంకర్ సెట్, మాజీ సిడిసి చైర్మన్ నరసింహా రెడ్డి నర్సప్ప మాజీ ఎంపిటిసిలు ముంతాజ్ సెట్ సంగారెడ్డి వివేకానంద మాజీ కౌన్సిలర్, రాజు సెట్, వెంకన్న సంజీవరెడ్డి, సతీష్ సెట్, అశోక్ గౌడ్, రాజు కురుమ కాంగ్టి యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మారుతి, తదితరులు పాల్గొన్నారు



# నీట్ లో అద్భుత ప్రతిభ కనబరిచిన అఖిల్ రాజ్

**నిజాంపేట్ మేజర్ న్యూస్**

సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ నియోజకవర్గంలోని నిజాంపేట్ మండల్ బాచేపల్లి గ్రామానికి చెందిన కేతావత్ డా.కిషన్ మీరాబాయి దంపతుల కుమారుడు అఖిల్ రాజ్ నీట్ పరీక్షలో ఆల్ ఇండియా ర్యాంక్ 2,03,000. ఆల్ ఇండియా ఎస్టీ ర్యాంక్ 3106 స్టేట్ ర్యాంక్ 4409 సాధించి 404 మార్కులు పొందాడు తల్లిదండ్రులు తెలిపిన ప్రకారం కుమారుడు ఒకటి రెండవ తరగతి గ్లోబల్ స్కూల్ పిట్లం యందు మూడు నాలుగు తరగతిలో డాన్ బాస్కో బాచేపల్లి యందు ఐదవ తరగతి ప్రైమరీ స్కూల్ బాచేపల్లి యందు చదివి నవోదయ ఎంట్రన్స్ రాసి అందులో ప్రతిభ కనబరిచి ఆరవ తరగతి నుంచి పదవ తరగతి వరకు నవోదయ విద్యాలయం వర్గల్ యందు విద్య నిర్భసించాడు తదనంతరం ఇంటర్మీడియట్ సాహి చైతన్య కళాశాలలో విద్యానబ్యాశించిన అఖిల్ రాజ్ ప్రస్తుతం నిర్మల్ మెడికల్ కాలేజీలో చదువుతున్నాడు విద్యార్థి ఒక ప్రతిభ తల్లిదండ్రులు ప్రోత్సాహం గ్రామస్తులు అభినందనలు అందుకున్నాడు

## సహిల్ అకాడమీ శిష్యుడు అద్భుత ప్రదర్శన...


**పటాన్ చేరు మేజర్ న్యూస్**



సహిల్ క్రికెట్ అకాడమీ విద్యార్థి కుందన్ సాయి కృష్ణ అండర్ 14 ఎస్జీఎఫ్ సంగారెడ్డి జట్టుకు ఎంపిక కావడం విశేషం, అకాడమీలో శిక్షణతో జట్టులో మంచి గుర్తింపు పొందిన కుందన్ సాయి కృష్ణ, సహిల్ క్రికెట్ అకాడమీ శిక్షణ పొందిన ఆటగాళ్లు జిల్లాస్థాయి మ్యాచ్లో ఆడడం చాలా గర్వ కారణం, తన చిన్న వయసులోనే ప్రతిభ, కష్టపడి సాధన తో ఈ స్థాయికి చేరుకున్నాడు. ఈ సందర్భంగా హెడ్ కోచ్ సహిల్ మాట్లాడుతూ.. కుందన్ సాయి కృష్ణ కష్టపడే తత్వం ఉన్న ఆటగాడు, క్రికెట్ రంగంలో సహిల్ అకాడమీ శిష్యులు దూసుకుపోతున్న విజయాలు ఎన్నో ఉన్నాయి, అకాడమీ శిక్షణతో జిల్లా జట్టులో ఎంపికైన సాయి కృష్ణకు నా అభినందనలు, అని ఆయన తెలిపారు. సహిల్ అకాడమీ ఆటగాళ్లు భవిష్యత్తులో రంజి, ఐపీఎల్, జాతీయ జట్టులో ఆడే స్థాయికి ఎదగాలి అని ఆయన ఆకాంక్షిస్తున్నారు.

## రైతులకు యూరియా బస్తాల పంపిణీ కార్యక్రమం

**రామాయంపేట మేజర్ న్యూస్**



నిజాంపేట మండల పరిధిలోని చల్మెడ గ్రామంలో రామాయంపేట ప్రాథమిక సహకార సంఘం వారి ఆధ్వర్యంలో 540 యూరియా బస్తాల లోడ్ రావడంతో రైతులు క్యూ లైన్ లో నిలబడి యూరియా బస్తాలను తీసుకున్నారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి సోమలింగారెడ్డి మాట్లాడుతూ ప్రజలకు యూరియా విషయంలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా టోకెన్ ద్వారా రైతుకు ఒక యూరియా బస్తా ను అందించామన్నారు. వరి పంటకు చివరి దశలో యూరియా మోతాదులో చల్లుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తీర్ణ అధికారి శ్రీలత, తాజా మాజీ సర్పంచ్ నరసింహారెడ్డి, భాజా రమేష్, బొమ్మన మల్లేశం, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## వైభవోపేతంగా దేవీ నవరాత్రి ఉత్సవాలు..

**తూప్రాన్ : మేజర్ న్యూస్**



తూప్రాన్ మున్సిపల్ కేంద్రంలో మహంకాళి దేవాలయంలో అమ్మవారి నవరాత్రి ఉత్సవాలు భాగంగా మొదటి రోజు అమ్మవారి పూజా కార్యక్రమాలను కమిటీ నిర్వాహకులు చాడ కోటేశ్వరరావు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు అమ్మవారికి పూజ ధ్వజారోహణము చండీ హవనం అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఆలయ పురోహితులు ఉదయ్ కుమార్ శర్మ గ్రామ పెద్దలు మహిళా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు రాత్రి గోమాత పూజా కార్యక్రమాన్ని నిర్వహించారు,

# దళిత మహిళ ఆత్మహత్యకు కారణమైన కార్యదర్శి ని సస్పెండ్ చేయండి

## జిల్లా కలెక్టర్, ఎస్పి లకు దళిత సంఘాల ఫిర్యాదు



**మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి**

దళిత మహిళ కొండి లక్ష్మి( 44) ఆత్మహత్య కు కారణమైన పొలంపల్లి గ్రామ పంచాయతి కార్యదర్శి స్రవంతిని సస్పెండ్ చేసి,ఎస్సీ,ఎస్టీ అట్రాసిటి కేసులో అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని దళిత బహుజన ఫ్రంట్, మాలమహానాడు, ఎమ్మార్పీఎస్ సంఘాల అధ్వర్యంలో సోమవారంనాడు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జరిగిన ప్రజావాణిలో అడిషనల్ కలెక్టర్ నాగేష్ కు ఫిర్యాదు చేశారు.అనంతరం ఎస్పీ కార్యాలయంలో మెదక్ డిఎస్పి కి విన్నవించారు. ఈ సందర్భంగా డిబిఎఫ్ జాతీయ కార్యదర్శి పి.శంకర్,జాతీయ మాల మాహనాడు జిల్లా అధ్యక్షుడు కల్లూరి సంజివ్ లు మాట్లాడుతూమెదక్ జిల్లా చేగుంట మండలం పొలం పల్లి గ్రామానికి చెందిన దళిత మహిళ కొండి లక్ష్మీ (44) ఈనెల 4 వ తేది నాడు గ్రామ పంచాయతి కార్యదర్శి వైశ్యకులానికి చెందిన స్రవంతిని మా ఇంటి ముందు మోరిలను శుభ్రం చేయాలని అడుగగా ఎండె ఎక్కువ మాట్లాడుతున్నావని కులం పేరుతో దూషించి దాడి చేసి మురికి కాలవలలో నూకెసిందన్నారు.అంతటితో అగకుండ గ్రామ పంచాయతి కార్యాలయానికి పిలిపించుకొని కాళ్ళు మొక్కించుకొని అవమానపర్చిందన్నారు..అంతటి తో ఆగకుండా దళిత మహిళ పై తప్పుడు కేసు పెట్టిందన్నారు.. ఈ ఆవమానాన్ని భరించలేక లక్ష్మీ ఈ నెల 12 న గ్రామ చెరువలో దూకి ఆత్మహత్య చెసుకుందన్నారు..దళిత మహిళ ఆత్మహత్యకు కారణమైన పంచాయతి కార్యదర్శి స్రవంతి పై చేగుంట పోలీసుల నమోదు చేసి ఎస్సీ,ఎస్టీ అట్రాసిటి కేసులో అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఉద్యోగం నుండి శాశ్వతంగా తోలగించాలని కోరారు. బాధిత దళిత మహిళ లక్ష్మీ కుటుంబానికి ఎస్సీ ఎస్టీ అట్రాసిటి చట్టం ప్రకారం నష్టపరిహారం చెల్లించి ప్రభుత్వ అధికారుల హామి ప్రకారం కుటుంబానికి భూ పంపణి చేసి,ఉద్యోగం ఇచ్చి పునరావాసం కల్పించాలని కోరారు.ఈ కార్యక్రమం లో డిబిఎఫ్ జిల్లా అధ్యక్ష,కార్యదర్శులు దుబాషి సంజివ్,హన్మకొండ దయాసాగర్, ఎమ్మార్పీఎస్ నాయకులు జిల్లా నాయకులు బిక్షపతి,జాతీయ మాలహనాడు జిల్లా ఆనందం,సంజివ్,కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## బంగారమ్మ దేవాలయం దేవి నవరాత్రుల ప్రారంభం



**తూప్రాన్ : మేజర్ న్యూస్**

మనోరాబాద్ మండల్ కలకల్ గ్రామం లోని బంగారమ్మ దేవాలయం లో దేవీ నవరాత్రుల సందర్భంగా దుర్గ అమ్మవారి కి ప్రత్యేక పూజలు నిర్వహించినా తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు చిట్కుల మైపాల్ రెడ్డి అనంతరం గజ్వేల్ నియోజవర్గం ప్రజలందరూ ఎల్లప్పుడు సుఖసంతోషాలతో ఉండాలని అమ్మవారిని కోరుకున్నట్లు ఆయన తెలిపారు, ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు,

## బాలింతలు గర్భిణీ స్త్రీలు పౌష్టికాహారం పై అవగాహన

**తూప్రాన్ : మేజర్ న్యూస్**

తూప్రాన్ ఆరోగ్య కేంద్రంలో బాలింతలు గర్భిణీ స్త్రీలు తప్పనిసరిగా పోషక ఆహారం తీసుకోవాలని ఐసిడిఎస్ శివ కుమారి అన్నారు.. సోమవారం తూప్రాన్ ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గర్భిణీలు బాలింతలు తీసుకోవాల్సిన ఆహార పరిస్థితులపై సమావేశం నిర్వహించారు.. మాత శిశు సంరక్షణ కోసం ప్రభుత్వం కృషి చేస్తుందని సంపూర్ణ ఆరోగ్యమే లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు సాగుతుందని ఆమె వివరించారు.. అంగన్వాడి కేంద్రాలలో ప్రభుత్వం ప్రతి సంవత్సరం సెప్టెంబర్ మాసంలో భూషణ్ అభియాన్ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందన్నారు.. తల్లిపాల విశిష్టత పౌష్టికాహారం తీసుకోవడం వల్ల కలిగే ప్రయోజనాలు ఇలాంటి అంశాలపై అవగాహన కల్పించారు.. ఈ ప్రభుత్వ ఆస్పత్రి సూపరిండెంట్ అమర్ సింగ్, కార్యక్రమంలో అంగన్వాడి టీచర్లు గర్భిణీ స్త్రీలు బాధితులు పాల్గొన్నారు..

## పార్టీలకు అతీతంగా కళ్యాణ లక్ష్మి చెక్కులను అందించాం

### మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి..

**పెద్ద శంకరంపేట్.. మేజర్ న్యూస్**



బి ఆర్ ఎస్ పార్టీ ప్రభుత్వంలో పార్టీలకు అతీతంగా అందరికీ కళ్యాణ లక్ష్మి చెక్కులు అందించడం జరిగిందని నారాయణఖేడ్ మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి అన్నారు.. సోమవారం సాయంత్రం పెద్ద శంకరంపేట మాజీ ఎంపీపీ జంగం శ్రీనివాస్ నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు.. గతంలో పెద్దశంకరపేట మండల పరిధిలోని ఇసుకపాయ తాండాకు చెందిన సుమలత అనే మహిళకు 2017లో వివాహం జరిగిందని ఉద్దేశపూర్వకంగా కళ్యాణ లక్ష్మి చెక్కు ఇవ్వలేదని తనపై కాంగ్రెస్ నాయకులు అసత్యపు ఆరోపణలు చేస్తున్నారన్నారు.. ఆమె భర్త నాలుగు వివాహాలు చేసుకున్నట్లు అధికారులు గుర్తించి చెక్కు మంజూరు చేయలేదని వివరించారు.. కక్షపూరిత రాజకీయాలు మానుకొని నియోజకవర్గ అభివృద్ధికి ఎమ్మెల్యే కృషి చేయాలన్నారు.. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ జంగం శ్రీనివాస్.. నాయకులు రమేష్ దత్తు మాణిక్ రెడ్డి సుభాష్ అశోక్ అంజయ్య యాదుల్ గోపాల్ యాదవ్ సాయిలు తదితరులు పాల్గొన్నారు...

## వైభవంగా దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు ప్రారంభం...

**పెద్ద శంకరంపేట్ మేజర్ న్యూస్**

పెద్ద శంకరంపేట తో పాటు మండల పరిధిలోని ఆయా గ్రామాల్లో సోమవారం దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు వైభవంగా ప్రారంభమయ్యాయి.. పెద్ద శంకరంపేట లోని గడి కోటలో.. భవాని కమాన్.. దుర్గ భవాని ఆలయ ఆవరణలో.. ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో అమ్మవారి విగ్రహాలు ప్రతిష్టించి ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు.. భవాని మందిరం.. దుర్గా భవాని మందిరాలలో అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించి వేద బ్రాహ్మణ పండితుల మంత్రోచ్ఛారణలతో ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు.. ఆయా కార్యక్రమాలలో ఆయామంటపాల నిర్వహకులు పాల్గొన్నారు..

# మార్కెట్ రేట్ కు మూడింతల నష్టపరిహారం ఇవ్వాలి

## సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు అతిమేల మానిక్

కొండాపూర్ మేజర్ న్యూస్



మునిదేవునిపల్లి లో రైతుల ఆందోళన..పరిశ్రమల కోసం భూములు తీసుకుంటే 2013 భూ సేకరణ చట్టం ప్రకారం రైతులకు నష్టపరిహారం ఇవ్వాలని, మార్కెట్ రేట్ కు మూడింతలు పరిహారం ఇవ్వాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు అతిమేల మానిక్ డిమాండ్ చేశారు. కొండాపూర్ మండలం మునిదేవునిపల్లి గ్రామంలో ఐలమ్మ విగ్రహం వద్ద రైతులు ఆందోళన చేపట్టడం జరిగింది.ఈ సందర్భంగా అతిమేల మాణిక్ మాట్లాడుతూ మునిదేవునిపల్లి గ్రామంలోని సర్వే నెంబర్ 92 లో గల సుమారు భూమి 293 ఎకరాల భూమిని 277 మంది రైతులు గత దశాబ్దాల కాలంగా సాగు చేసుకుని జీవనం గడుపుతున్నారని అన్నారు. ఆ భూములను కంపెనీలు పెడితే ఉద్యోగాలు వస్తాయి అభివృద్ధి జరుగుతుంది అని ప్రచారం చేస్తూ టిజీఐఐసీ పేరుతో రైతుల నుండి భూములను గుంజుకుంటున్నారని అన్నారు. రాష్ట్ర రాజధాని హైదరాబాద్ కు దగ్గర ఉండడం జాతీయ రహదారులకు దగ్గర ఉండడంతో కోట్ల రూపాయలలో భూమి విలువ పలుకుతుందని అన్నారు. కానీ రైతులకు ఎంతో కొంత ఇచ్చి భూములు గుంజుకోవాలని ప్రభుత్వం చూస్తుందని అన్నారు. రైతుల భూమిని బడా కంపెనీలకు అప్పజెప్పే ప్రయత్నం చేస్తుందని, భూములు తీసుకోవాల్సి వస్తే 2013 చట్ట ప్రకారం రైతులకు నష్టపరిహారం ఇవ్వాలని, మార్కెట్ రేటుకు మూడు రేట్లు పరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. గ్రామంలో వెంటనే గ్రామసభ పెట్టి రైతుల అభిప్రాయాలు తీసుకోవాలని బలవంతంగా భూ సేకరణ చేయొద్దని అన్నారు. ప్రతి కుటుంబానికి ఒక ఉద్యోగం, రైతుల ఒప్పందంతో భూములు తీసుకోవాలి. ప్రభుత్వాలు ఇష్టం వచ్చినట్టు భూములు తీసుకుంటే ఊరుకునేది లేదన్నారు. గ్రామపంచాయతీ నోటీసు బోర్డులో రైతుల పేర్లు అవకతవకలు ఉన్నాయి.కబ్జాల్లో ఉండి కాస్తులల్లో వారికి కూడా ఇష్టపరిహారం అందేలా చూడాలని,గతంలో పట్టా పాస్ పుస్తకాలు సర్టిఫికెట్లు ఉన్న భూప్రక్షాళన వచ్చిన తర్వాత కొన్ని పేర్లు రికార్డులలో లేవు కనుక వారికి కూడా నష్టపరిహారం ఇవ్వాలి గ్రామంలో ఉన్నటువంటి రైతులకు ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పరంగాన్యాయం చేకూరాలని 2013 చట్ట ప్రకారము నష్టపరిహారం చెల్లించాలని, ప్రభుత్వ ప్రైవేటు సంస్థ నిర్మిస్తే అందులో ప్రతి ఒక్కరికి ఉద్యోగం కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి కే.రాజయ్య,పార్టీ సభ్యుల అర్జున్, శ్రీనివాస్, మానయ్య, రాంచందర్, శీను,రైతులు కమల్ రెడ్డి,నర్సింలు,లక్ష్మారెడ్డి, సురేష్ తదితరులు పాల్గొన్నారు..



# ప్రభుత్వ హాస్పిటల్ ఔట్సోర్సింగ్ కార్మికులకు పూర్తిస్థాయి వేతనాలు చెల్లించాలి..

## కనీస వేతనం నెలకు 26వేల రూపాయలు అమలు చేయాలి.

దుబ్బాక మేజర్ న్యూస్:



దుబ్బాకలోని ప్రభుత్వ 100పడకల హాస్పిటల్లో పనిచేస్తున్న పేషెంట్ కేర్ శానిటేషన్ స్వీపర్ సెక్యూరిటీ గార్డుల సమస్యలు పరిష్కారం చేయాలని కోరుతూ సి ఐ టి యు ఆధ్వర్యంలో దుబ్బాక 100పడకల ప్రభుత్వ హాస్పిటల్ ముందు ధర్నా నిర్వహించి హాస్పిటల్ సూపరింటెండెంట్ హెమారాజ్ సింగ్ కు వినతిపత్రం ఇవ్వడం జరిగింది.అనంతరం సి ఐ టి యు జిల్లా కోశాధికారి జి.భాస్కర్ మాట్లాడుతూ తెలంగాణ వైద్య విధాన పరిషత్ పరిధిలోని దుబ్బాక 100 పడకల హాస్పిటల్లో అవుట్సోర్సింగ్ పద్ధతిలో పేషంట్ కేర్ శానిటేషన్ స్వీపర్సు సెక్యూరిటీ తదితర విభాగాలలో పని చేస్తున్నారనీ అనేక సంవత్సరాలుగా వీరి సమస్యలు పరిష్కారం కావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. జీవో నెంబర్ 60 ప్రకారం రూ, 15600 వీరికి ఇవ్వాలి.కానీ రూ,11000 మాత్రమే చెల్లిస్తూ కాంట్రాక్టర్ మోసం చేస్తున్నారనీ తెలిపారు.పిఎఫ్, ఈఎస్ఐ వాటాలు కూడా పూర్తిగా జమచేయడం లేదనీ పీఎఫ్ ఈఎస్ఐ వాటాలు పోను మిగిలిన వేతనం నెలకు 13,611 రూపాయలు చెల్లించడం లేదన్నారు. కాంట్రాక్టర్ వెంటనే పూర్తి వేతనం వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు.పెరుగుతున్న ధరలకు అనుగుణంగా ప్రభుత్వం కనీస వేతనం నెలకు రూపాయలు 26000 అమలు చేయాలని డిమాండ్ చేశారు.యూనిఫామ్,షూ బెల్ట్ తదితర వాటిని ప్రభుత్వమే రెగ్యులర్ గా సప్లై చేయాలనీ,చట్టం ప్రకారంగా లేబర్ డిపార్ట్ మెంట్ ఉత్తర్వుల ప్రకారం సెలవులు నేషనల్ ఫెస్టివల్ హాలిడేస్ తో పాటు సంవత్సరానికి 12 రోజుల క్యాజువల్ సెలవులు ఇవ్వాలనీ డిమాండ్ చేశారు.కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలనీ కోరారు లేని ఎడల సి ఐ టి యు ఆధ్వర్యంలో ఆందోళన పోరాటాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు దుబ్బాక పట్టణ కన్వీనర్ కొంపల్లి భాస్కర్ నాయకులు ఎండి సాజిద్ హాస్పిటల్ కార్మికులు ఇందిరా లావణ్య,నవీన్,మైపాల్ భూదవ్వ,మహేశ్వరి ,మల్లవ్వ లక్ష్మి ,కమల,ధనలక్ష్మి శిరీష గంగవ్వ, సువర్ణ, హారికా సౌందర్య బాల్ రాజు సతీష్ తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా ఉత్తర నక్షత్ర వేడుకలు

సంగారెడ్డి సూర్య మేజర్ న్యూస్



సోమవారం అయ్యప్ప స్వామి వారి జన్మ నక్షత్రాన్ని పురస్కరించుకొని శ్రీ నవరత్నాలయ దేవస్థానంలో సాయంత్రం అయ్యప్ప స్వామి వారి మహా పడిపూజ శ్రీ సాహితీ రాము గురుస్వామి ఆధ్వర్యంలో భక్తిశ్రద్ధలతో ఘణంగా నిర్వహించారు పూజలు భజనలతో గుడి ప్రాంగణాన్ని భక్తులు ఓరెత్తించారు ప్రకాష్ గురుస్వామి సుధాకర్ ,శ్రీశైలం, చెన్నయ్య గురుస్వాములు వారి గానామృతంతో భక్తులను ఓల లాడించారు అనంతరం స్వామివారి తీర్థ ప్రసాదాలు అల్పాహారం స్వీకరించారు.ద

# సరస్వతి ఆలయం లో ప్రారంభం అయిన దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు

సంగారెడ్డి సూర్య మేజర్ న్యూస్

సంగారెడ్డి పట్టణం లోని సరస్వతి నగర్ లో ఉన్న సరస్వతి ఆలయం లో దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. మొదటి రోజు బాల త్రిపుర సుందరి అలంకరణ లో దర్శనం ఇచ్చిన అమ్మ వారు. వేకువ జామున నుండి అమ్మ వారికి ప్రత్యేక అభిషేకం హారతి అర్చనలు, రోజు ఒక అలంకరణ రూపంలో అమ్మ వారిని మూర్తి కి అలంకరణ చేసి పూజలు నిర్వహించి అమ్మ వారికీ నైవేద్యం సమర్పణ,చేసి సాయంత్రం లలిత సహస్రణామాలు పఠనం, హారతి పాటలు, భక్తి పాటలు, మహిళా చే ఆలయ ప్రాంగణంలో కోలాటం, బతుకమ్మ ఆట పాటలు నిర్వహించడం జరుగుతుందని ఆలయ అర్చకులు మీనా నాథ్ శర్మ, తెలిపారు.

# యూరియా కోసం బారులు తీరిన బస్తా కరివే.

చేగుంట ::మేజర్ న్యూస్::

వర్షాకాలం వేసిన పంటలు పొట్టకొస్తున్న వేల యూరియా కోసం పురిటి నొప్పులు పడుతున్నాయి. పంటలకు ఏ సమయాన ఏ మందులు వేస్తే పంట బలంగా పెరిగి,దిగుబడి ఎక్కువగా వస్తుందో తెలిసిన రైతు,పొట్టకొస్తున్న పంటకు అవసరమైన యూరియా కోసం ఎన్ని రోజులు బారులు తీరిన బస్తా దొరకడమే కష్టమైంది. యూరియా వస్తుందని తెలిసిన రైతులు ఎప్పుడు తెల్లారుతుందా అని నిద్రలేని రాత్రులు గడపాల్సొస్తుంది. నెల రోజులు గడిచిపోయిన రైతులకు అవసరమైన యూరియా ఇంకా దొరకలేదని ఆవేదన చెందుతున్నారు. పంట వేసింది మొదలు కోతకు వచ్చేవరకు సరైన మోతాదులో, సరైన సమయంలో,సరైన మందులు వాడితేనే దిగుబడి వస్తుందని రైతులంటున్నారు. పొట్టకొస్తున్న సమయాన పంటకు యూరియా వేస్తేనే బలంగా పెరిగి, కంకులు బాగా వచ్చి దిగుబడి ఎక్కువ రావడానికి ఆస్కారం ఉంది. అందుకే రైతులు సమయానికి యూరియా ఇబ్బందులు మొదలవడంతో వారు ఎంతో ఆవేదనకు, ఆందోళనకు లోనవుతున్నా,ఎప్పుడు యూరియా వస్తుందో తెలుసుకొని ఆరోజు అర్ధరాత్రి నుండే రైతు వేదిక వద్ద లేదా దుకాణాల వద్ద వరుస కడుతున్నారు. సోమవారం చేగుంటలోని రెండు దుకాణాలలో యూరియా వస్తుందని తెలుసుకున్న రైతులు తెల్లవారిసరికే బారులు తీరారు. సమయానికి వ్యవసాయ అధికారులు వచ్చి టో కెన్ లు సిద్ధం చేసినా, రైతులు తమకు అందుతుందో లేదో అన్న ఆందోళనలో ఒకరినొకరు నెట్టుకున్నారు. అధికారులు టోకెన్లు ఇస్తున్న సమయాన కూడా రైతులకు ప్రతి ఒక్కరికి యూరియా అందిస్తామని తెలిపిన వారు కొంత గలాటా సృష్టించారు. పోలీసులు వచ్చి వరుస కట్టించి టోకెన్లు సక్రమంగా అందేలా చూశారు. ఎట్టకేలకు రైతులు తమకు అందిన ఒకటి రెండు బస్తాలను తీసుకెళ్లారు. అయినా తమ పంటలకు ఇంకా యూరియా అవసరముందని వారు తెలపడం విశేషం. మండల వ్యవసాయాధికారి హరిప్రసాద్ తెలిపిన వివరాల ప్రకారం చేగుంట మండలంలో సాగుతున్న పంటలకు సరిపడా యూరియా పూర్తిగా అందించడంతోపాటు అదనంగా యూరియాను రైతులకు సరఫరా చేయడం జరిగిందన్నారు. అయినా యూరియా కొరత ఎందుకుంటుందో వారికి అర్థం కావడం లేదని తెలుపడం కోసమేరుపు. ప్రభుత్వం సరైన సమయంలో యూరియాను సక్రమంగా తెప్పిస్తే తమకు ఈ బాధలు ఉండేవి కావని రైతులు వాపోతున్నారు.వర్షాలు ఎక్కువగా పడుతున్న సమయాన యూరియా వాడడం వల్ల పంటలకు లాభం ఉండదని, వర్షాలను దృష్టిలో పెట్టుకొని మాత్రమే పంటలకు యూరియా వాడితే బాగుంటుందని అధికారులు తెలుపుతున్నారు. పంటలు పొట్ట కోస్తున్న సమయాన చీడపీడలను కూడా దృష్టిలో పెట్టుకొని,యూరియాను సక్రమంగా వినియోగించుకుని రైతులు లబ్ది పొందాలని అధికారులు సూచిస్తున్నారు. పంటలకు అవసరమైన దానికంటే యూరియా ఎక్కువగా వేస్తే దిగుబడి ఎక్కువ వస్తుందనుకోవడం సరికాదని తెలుపుతున్నారు.

